విద్యుత్ భద్రత విషయంలో రాజీ పడొద్దు

ప్రజలకు పగటి పూట 9 గంటలు నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్నాం

: మంత్రిపెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : విద్యుత్ భద్రతా ప్రమాణాలు పెంచడం, మరియు విద్యుత్ ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే జాతీయ విద్యుత్ భద్రత వారోత్సవాల యొక్క ముఖ్య లక్ష్యమని రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనులశాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక తాజ్ హోటల్ లో డైరెక్టరేట్ ఆఫ్ ఎలక్ట్రికల్ సేఫ్టీ డిపార్ట్మెంట్ యొక్క డైరెక్టర్ ఎలక్ట్రికల్ సేఫ్టీ మరియు సిఈఐజి విజయ లక్ష్మి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ విద్యుత్ భద్రతా వారోత్సవాలు -2023 కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు మాట్లాడుతూ ఈ సంవత్సరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ విద్యుత్ భద్రతా వారోత్సవాల థీమ్ గా "విద్యుత్ భద్రత విషయంలో రాజీ పడవద్దు - తెలివిగా ఉండండి" అనే నినాదంతో విద్యుత్ భద్రత విషయంలో రాజీ పడకుండా అవగాహన కలిగి జాగ్రత్తలు పాటించాలని ప్రజలలో విస్తృత ప్రచారం చేసి అవగాహన కల్పించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. విద్యుత్ సంస్థలలో పనిచేసే సిబ్బంది, ప్రైవేట్ వ్యక్తులు విద్యుత్ పనులు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుని పనిచేయాలని అన్నారు. ప్రగతికి విద్యుత్ రంగం దిక్సూచి లాంటిదని ఏ రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి ఐనా ఆ రాష్ట్ర విద్యుత్ సామర్థ్యంపై ఆధార పడి ఉంటుందని, ప్రతి ఒకరికీ నాణ్యమైన విద్యుత్ అందించడంలో పవర్ యుటిలిటీస్‌ను సమర్థవం తంగా నిర్వహించాలని అన్నారు. మానవ జీవితాలపై విద్యుత్ ప్రమాదాల ప్రభావం అధికంగా ఉంటు ందని, భద్రతా సూత్రాలను, ప్రమాణాలను పాటించడం ద్వారా విద్యుత్ ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. విద్యుత్ ప్రమాదాలకు గల కారణాలపై అధ్య యనం చేసి వాటి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏపి పవర్ యుటి లిటీస్ మరియు సాధారణ ప్రజల కోసం ఎస్పిడి సిఎల్ మాజీ సిఏండి వి.గోపాల్ రెడ్డి ఆద్వరంలో విద్యుత్ భద్రతా కమిటీ లు ఏర్పాటు చేయడం జరిగిందని విద్యుత్ ప్రమాదాలు జరగకుండా నాణ్యమైన విద్యుత్ అందించడం ఈ కమిటీల ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. గౌ.ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలో సురక్షితమైన ఆంధ్ర ప్రదేశ్ లక్ష్యంగా అనేక కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతున్నదని అన్నారు. విద్యుత్ సరఫరా సమస్యల పరి ష్కారం కోసం ప్రతి సబ్ స్టేషన్ కు ఒక సలహా కమిటీని నియ మించ డం జరిగిందని, డిస్ట్రి బ్యూషన్ ట్రాన్స్ఫార్మర్ల మార్పిడి, వ్యవ సాయ విద్యుత్ కనెక్షన్లు మంజూరు గడప గడపకు మన ప్రభుత్వంలో విద్యుత్ శాఖకు సంబంధించిన అర్జీలు పరిష్కరించడానికి ఈ సలహా కమిటీలు పనిచేస్తాయని తెలిపారు. పారదర్శకత, జవాబుదారీతనం, విద్యుత్ సామర్థ్యం పెంపు ప్రధాన లక్ష్యాలుగా సిఈఐజి ఆన్ లైన్ విధానం ఫైల్ డిస్పోజల్ కు మన ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. విశాఖప ట్టణం చెన్నై కారిడార్లలో భాగంగా శ్రీకాళహస్తి, తిరుపతి , ఏర్పేడు పరిసర ప్రాంతాలతో పాటు చిత్తూరు సౌత్ క్లస్టర్ లలో పెద్ద ఎత్తున్న పరిశ్రమలు రానున్నాయని, విశాఖపట్టణం చెన్నై కారిడార్లలో కొప్పర్తి లో వై.ఎస్.ఆర్ జగనన్న హెవీ ఇండస్ట్రియల్ హబ్ వల్ల ఈ ప్రాంతంలో పారిశ్రామిక అభివృద్ధి జరగనున్నదని తెలిపారు. ప్రజలు విద్యుత్ పరికరాలు వాడేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని, భద్రత ప్రమాణాలు పాటించాలని ప్రజలందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎస్పిడిసిఎల్ సి.ఎం.డి సంతోష రావు, ఏపీ ఎస్పీడీసీఎల్ డైరెక్టర్స్ సుబ్బరాజు, ఏపీఎస్పీడీసీఎల్ ఉమెన్ డైరెక్టర్ శశి కళా, శివప్రసాద్ రెడ్డి, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ, తిరుపతి కృష్ణా రెడ్డి,ఎస్వీ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ శ్రీ డా. చంద్రశేఖరన్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి రెఫరల్ ఆసుపత్రిగా బర్డ్

- ఆపరేటివ్ ఆర్థో ప్లాస్టీ జాతీయ సమ్మిట్ ప్రారంభసభలో టీటీడీ ఈవో శ్రీఎవిధర్మారెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : ప్రపంచ స్థాయి వసతులతో అభివృద్ధి చేసిన బర్డ్ ఆసుపత్రి దేశంలోని అనేక క్లిష్టమైన సర్జరీలకు రెఫరల్ ఆసుపత్రిగా తయారైందని టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి చెప్పారు. గ్రాండ్ రిడ్జ్ హోటల్‌లో శుక్రవారం ఆయన బర్డ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మూడు రోజుల జాతీయ స్థాయి ఆర్థో ప్లాస్టీ సదస్సును ప్రారంభించారు.ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, దేశంలో ఇలాంటి సమ్మిట్ లు అరుదుగా జరుగుతాయని, అందులో కూడా 10 నుండి 12 దాకా మాత్రమే లైవ్ సర్జరీలు చేస్తారని చెప్పారు. బర్డ్ ఆధ్వర్యంలో తొలిసారి నిర్వహిస్తున్న సమ్మిట్ లోనే 22 లైవ్ సర్జరీలు నిర్వహించడం గర్వకారణమని శ్రీ ధర్మారెడ్డి చెప్పారు. దేశంలో పేరొందిన టాప్ 20 ఆర్థో సర్జన్లు ఇక్కడికి వచ్చి సర్జరీలు చేస్తున్నారని తెలిపారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుండి సుమారు 200 మంది సర్జన్లు పాల్గొనడం గొప్ప విషయమన్నారు. ఇలాంటి సమ్మిట్ లు సర్జరీల్లో నైపుణ్యాన్ని పెంచుకోవడానికి, కొత్త విషయాలు తెలుసుకోవడానికి ఉపయోగ పడతాయని ఆయన తెలిపారు. బర్డ్ లో క్లిష్టమైన, అరుదైన ఆపరేషన్లే కాకుండా సెరిబ్రల్ పాల్సీ తో పాటు ఇతర క్లిష్టమైన ఆపరేషన్లు కూడా పేదలకు ఉచితంగా చేస్తున్నామని చెప్పారు. దేశం లోని వివిధ ప్రాంతాల నుండి అనేక మంది వైద్య నిపుణులు బర్డ్ కు వచ్చి పేదలకు ఉచితంగా ఆపరేషన్లు చేస్తున్నారని ఆయన వివరించారు. సమ్మిట్ లో పాల్గొన్న సర్జన్లు కూడా బర్డ్ లో పేదలకు ఉచితంగా ఆపరేషన్లు చేయడానికి ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఇలా ఉచిత సేవ చేయడానికి ముందుకొచ్చే డాక్టర్లకు వసతి,రవాణా, భోజనం, తిరుమల స్వామివారి దర్శనం ఉచితంగా కల్పిస్తామని ఈవో చెప్పారు. సమ్మిట్ ను చక్కగా నిర్వహిస్తున్న బర్డ్ ప్రత్యేకాధికారి డాక్టర్ రాచపల్లి రెడ్డెప్ప రెడ్డి,డాక్టర్ ప్రదీప్, డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ దీపక్ బృందాన్ని ఈవో ప్రత్యేకంగా అభినందించారు. హిప్ రీప్లేస్ మెంట్ నిపుణులు, హైదరాబాద్ మెడికవర్ ఆసుపత్రి హెచ్ఓడి డాక్టర్ కృష్ణ కిరణ్ మాట్లాడుతూ, ప్రపంచ పటంలో బర్డ్ ఆసుపత్రి చోటు సంపాదించే రోజు రాబోతోందని చెప్పారు. కొత్త సర్జన్లు ఇక్కడి కొచ్చి నేర్చుకోవాల్సిన విషయాలు ఎన్నో ఉన్నాయని చెప్పారు. స్విట్జర్లాండ్ దేశానికి చెందిన ప్రముఖ ఆర్థో సర్జన్ డాక్టర్ మార్టిన్ జిమ్మర్ మాన్ హిప్ రీప్లేస్ మెంట్ సర్జరీలో నూతన పరిజ్ఞానం గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమ్మిట్ కొత్త సర్జన్లకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సదస్సులో పాల్గొనే అవకాశం కల్పించినందుకు బర్డ్ ఆసుపత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.కాగా మొదటి రోజు స్విట్జర్లాండ్ లోని సీరమ్ టెక్ ఆసుపత్రికి చెందిన డాక్టర్ మార్టిన్ జిమ్మర్ మ్యాన్, కోల్ కతా అపోలోకు చెందిన డాక్టర్ బి.డి ముఖర్జీ, సికింద్రాబాద్ లోని కిమ్స్ వైద్యులు డాక్టర్ ఉదయ్ కృష్ణ, బెంగళూరులోని ఎస్టర్ వైద్యులు డాక్టర్ జెవి.శ్రీనివాస్, కోయంబత్తూర్ లోని గంగ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ రాజ్ కుమార్, హైదరాబాదులోని కేర్ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ చంద్రశేఖర్, న్యూఢిల్లీలోని ఎయిమ్స్ వైద్యులు డాక్టర్ రాజేష్ మల్హోత్రా సదస్సులో ఉపన్యసించారు.జేఈవో శ్రీమతి సదా భార్గవి, చీఫ్ ఆడిట్ ఆఫీసర్ శేష శైలేంద్ర, బర్డ్ ప్రత్యేకాధికారి డాక్టర్ రాచపల్లి రెడ్డెప్పరెడ్డి, మెరిల్ సంస్థ ప్రతినిధి డాక్టర్ వివేక్, తిరుపతి ఆర్థో పెడిక్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ పూర్ణ చంద్ర రావు, సహ అధ్యక్షులు డాక్టర్ విష్ణుకుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బర్డ్ ఆసుపత్రి లోని అధునాతన ఆపరేషన్ థియేటర్ల నుండి వైద్య నిపుణులు నిర్వహించిన క్లిష్టమైన సర్జరీలను సర్జన్లు లైవ్ ద్వారా వీక్షించారు.

శ్రీసిటీ పరిశ్రమల ప్రతినిధులతో ప్రభుత్వ ఐటిఐ, పాలిటెక్నిక్ నోడల్ అధికారుల సమావేశం

విశాలాంధ్ర- సత్యవేదు: శ్రీసిటీ పరిశ్రమల సీనియర్ హెచ్ఆర్ మేనేజర్లతో తిరుపతి, చిత్తూరు జిల్లాల్లోని ప్రభుత్వ ఐటీఐ, పాలిటెక్నిక్‌ల నోడల్ అధికారుల చర్చా కార్యక్రమం శుక్రవారం శ్రీసిటీలో నిర్వహించారు. అధికారుల బృందంలో సత్యవేడు మరియు పిల్లారిపట్టు పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపాళ్లు, తిరుపతి ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్, తిరుపతి జిల్లా పరిశ్రమల కేంద్రం డిప్యూటీ డైరెక్టర్, జిల్లా ఉపాధి శాఖ అధికారి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పాల్గొన్నారు. రెండు జిల్లాలలోని ప్రభుత్వ ఐటిఐ, పాలిటెక్నిక్ కళాశాలలలో మౌలిక సదుపాయాల ఆధునీకరణకు పరిశ్రమల చేయూత, విద్యార్థులకు సాంకేతిక సహకారం మొదలైన అంశాలపై చర్చించారు.శ్రీసిటీ మరియు పరిశ్రమల సానుకూల స్పందనను ప్రశంసించిన జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్యామ్ మోహన్, ఈ సమావేశం ఏర్పాటు ఉద్దేశాన్ని క్లుప్తంగా వివరించారు. చర్చల్లో చురుకుగా పాల్గొనాలని పరిశ్రమల ప్రతినిధులను కోరారు. జిల్లాలోని సాంకేతిక విద్యాసంస్థల్లో మౌళిక సదుపాయాల ఆధునీకరణ మరియు వివిధ కోర్సులకు సంబంధించి ఆధునిక లేబొరేటరీల (సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్) ఏర్పాటుకు సహకరించాలని వారికి విజ్ఞప్తి చేశారు. సత్యవేడు ప్రభుత్వ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఉషాదేవి, పిల్లారిపట్టు ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ ఎస్.వి.కుమార్, తిరుపతి ప్రభుత్వ ఐటిఐ ప్రిన్సిపాల్ వి.శ్రీ లక్ష్మి మాట్లాడుతూ తిరుపతి, చిత్తూరు జిల్లాల్లోని వివిధ పాలిటెక్నిక్ కళాశాలలు,ఐటీఐలలో అందుబాటులో ఉన్న కోర్సుల వివరాలను తెలియజేశారు.నాలెడ్జ్ పార్టనర్‌షిప్, ఇంటర్న్‌షిప్, ఉద్యోగ శిక్షణ, భోదన మెరుగుదల,అతిథి ఉపన్యాసాలు, పారిశ్రామిక సందర్శనలు మొదలైన వాటిలో పరిశ్రమల భాగస్వామ్యం కోసం సాంకేతిక విద్యాసంస్థలు ఎదురుచూస్తున్నట్లు పేర్కొన్నారు. అత్యాధునిక సాంకేతికతను విద్యార్థులకు అందించడం కోసం వివిధ ట్రేడ్లలో పై కళాశాలలో ఆధునిక లేబొరేటరీ లను ఏర్పాటు చేయాలని పరిశ్రమలకు విజ్ఞప్తి చేశారు.అభ్యర్థులను అప్రెంటీస్‌షిప్‌కు ఎంపిక చేసుకోవడంలో ఎదురవుతున్న సమస్యలను పరిశ్రమల ప్రతినిధులు కొందరు నోడల్ అధికారుల దృష్టికి తెచ్చి తగు పరిష్కార చర్యలను సూచించారు. ఈ సమావేశ ఏర్పాటుకు చొరవ తీసుకున్నందుకు నోడల్ ఆఫీసర్ల బృందానికి శ్రీసిటీ వైస్ ప్రెసిడెంట్ (కస్టమర్ రిలేషన్స్) సి.రమేష్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.శ్రీసిటీ నుండి అన్నివిధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.పరిశ్రమల్లో అప్రెంటీస్ అభ్యర్థుల ఎంపిక కోసం శ్రీసిటీలో ప్రత్యేక మేళాలను నిర్వహించాలని శ్రీసిటీ హెచ్ఆర్‌డీ మేనేజర్ వి.శివకుమార్ సూచించారు.

జేసీఎస్ ఇన్ ఛార్జిగా తిరుకాల మల్లిఖార్జున గౌడ్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: గ్రామ, వార్డు సచివాలయాల జేసీఎస్ ఇన్ ఛార్జిగా శ్రీకాళహస్తికి చెందిన తిరుకాల మల్లికార్జున్ గౌడ్ ను నియమించారు. ఈ మేరకు వైసీపీ అధిష్టానం శుక్రవారం ఈ నియామక ఉత్తర్వులు జారీ చేసింది. గ్రామ, వార్డు సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులను సమ న్వయం చేసుకొని జేసీఎస్ ఇన్ ఛార్జిలు పని చేయనున్నారు. ఈ సందర్భంగా తిరుకాల మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ... ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తనపై నమ్మకం ఉంచి జేసిఎస్ పట్టణ ఇన్చార్జిగా నియమించినందుకు ఆనందంగా ఉందన్నారు. పార్టీ తనకు ఇచ్చిన బాధ్యతలను అంత కర్త శుద్ధితో ముందుకు తీసుకుపోతానన్నారు. వైసీపీ నాయకులు అందరినీ సమన్వయం చేసుకొని శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 2024లో బియ్యపు మధుసూదన్ రెడ్డిని భారీ మెజార్టీతో మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపిస్తామన్నారు. తనకు ఈ పదవి రావడానికి సహకరించిన అందరికీ పేరుపేరునా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలి: తహసిల్దార్

విశాలాంధ్ర - బాలాయపల్లి : ఎస్సిఎస్టిలు పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలని తహసిల్దార్ శ్రీనివాసులు అన్నారు. మండలంలోని కయ్యూరు పంచాయితీలో శుక్రవారం వేణుగోపాలపురం ఎస్టీ కాలనీ వాసులకు తహశీల్దార్ శ్రీనివాసులు పౌర హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ఎస్సి, ఎస్టిలకు ప్రత్యేకమైన హక్కులు కల్పించిందని తెలియజేశారు. అంటరానితనాన్ని నిర్మూలించి, ఎస్సి, ఎస్టిలపై అత్యాచారాలను నిరోధించాలన్నారు. అంటరానితనం, కులవివక్షతో పాటు హక్కులను గూర్చి వివరించారు. సమాజంలో దళితులపై జరిగే దాడులపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు,గ్రామాల్లో కుల, మత బేధాలు లేకుండా సంతోషంగా జీవించాలన్నారు. పౌరులకు ఏమైనా సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం తాగునీరు, విద్య, విద్యుత్, పారిశుధ్యం, పోలీస్, వరకట్న దురాచారం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామంలో ఎస్సీ, ఎస్టీ గ్రామ ప్రజలకు సంబంధించిన విషయాలు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. హక్కులతో పాటు బాధ్యతలను తెలుసు కుని ఉండాలన్నారు. హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రవీంద్ర బాబు,హౌసింగ్ ఏ ఈ వెంకటే శ్వర్లు, ఏపీవో మృత్యుంజయ విఆర్వో మేకలయ్య సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయండి: తహసీల్దార్

విశాలాంధ్ర -బాలాయపల్లి : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తహసీల్దార్ శ్రీనివాసులు కోరారు. మండల పరిధిలోని మన్నూరు సచివాలయం పరిధిలో జరుగుతున్న ఇంటింటి సర్వే కార్యక్రమంలో శుక్రవారం ఆయన పాల్గొన్నారు.అనంతరం మన్నూరు సచివాలయం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అవసరమైన 11 రకాల సర్టిఫికెట్లు సంబంధించి ఎటువంటి రుసుము లేకుండా ఉచితంగా జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అందజేస్తున్నామన్నారు అందులో భాగంగా మండ లలోని ప్రతి సచివాలయ పరిధిలో ఏడు రోజులపాటు ఇంటింటా సర్వే నిర్వహించి ప్రజలకు అవస రమైన సర్టిఫికెట్లు అందచేస్తున్నామన్నారు. అందులో భాగంగా రేపు జూలై ఒకటవ తేదీ న మన్నూరు సచివాలయం లోగ్రామసభ ఏర్పాటు చేసి జగనన్న సురక్ష సర్టిఫికెట్ లు అందచేస్తున్నామన్నారు. మన్నూరు సచివాలయం పరిధిలోని ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బట్టేపాటి మురళి మోహన్ రెడ్డి, ఎంపీడీఓ రవీంద్ర బాబు, విఆర్వో ఆదిశేషయ్య పంచాయతీ కార్యదర్శులు రాజయ్య, హేమంత్, వెల్ఫేర్ అసిస్టెంట్ గురుకృష్ణ, డిజిటల్ అసిస్టెంట్ చందన తదితరులు పాల్గొన్నారు.

ఓఆర్ఐ డైరెక్టర్‌గా ఆచార్య పీసీ వెంకటేశ్వర్లు బాధ్యతలు

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ప్రాచ్య పరిశోధనా సంస్థ (ఓఆర్ఐ) సంచాలకులుగా ఆచార్య పీసీ వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఇప్పటివరకూ ఓఆర్ఐ డైరెక్టర్‌గా వ్యవహరించిన ఆచార్య టి.సురేంద్రరెడ్డి పదవీ విరమణ పొందారు. దీంతో, ఈ స్థానంలో ఆచార్య పీసీ వెంకటేశ్వర్లను నియమిస్తూ యూనివర్సిటీ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్ నియామకు ఉత్తర్వులు అందజేసి అభినందించారు. ఈ క్రమంలో ఓఆర్ఐ డైరెక్టర్‌గా ఆచార్య పీసీ వేంకటేశ్వర్లు బాధ్యతలు స్వీకరించారు. కాగా, పీసీ వేంకటేశ్వర్లు ఎస్వీయూలోనే పిజీ, పీహెచ్.డీ పూర్తిచేశారు. 2007లో ఓఆర్ఐ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేరారు. వీరి పర్యవేక్షణలో 12 పీహెచ్.డీలు, 5 ఎం.ఫిల్ డిగ్రీలు పూర్తయ్యాయి. ఒక పరిశోధనా ప్రాజెక్టును కూడా పూర్తిచేశారు. వీరు రాసిన 80 పరిశోధన వ్యాసాలు ప్రముఖ జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. 2014లో యూనివర్సిటీ నుంచీ బెస్ట్ రీసెర్చర్ అవార్డును పొందారు. దీంతో పాటు మూడు పురస్కారాలు స్వీకరించారు. ఓఆర్ఐ డైరెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆచార్య పీసీ వెంకటేశ్వర్లను పలువురు అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

ఆత్మ బంధువుకు ఆత్మీయ సత్కారం

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: నలభై సంవత్సరాలుగా శ్రీకాళహస్తి నియోజకవర్గ గాండ్ల-తెలికుల కుల బంధు వులకు విశేష సేవలందిస్తూ, అటు రాజకీయ రంగంలో కూడా తన సేవలందిస్తున్న తమ ఆత్మబం ధువు వంజవాకం గురుదశరధన్ నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో టీడీపీలో చేరిన సందర్భంగా ఆ కులస్థులు శుక్రవారం ఆత్మీయ సత్కారం చేశారు. ఈ సందర్భ ంగా గురుదశరధన్ మాట్లాడుతూ గాండ్ల-తెలికుల కుల బంధువులందరూ ఏకమై తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేద్దామన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాల్సిందే అనే నిర్ణయంతో టీడీపీలో చేరామని చెప్పారు. గురుదశరధన్ ను సత్కరించిన వారిలో గాండ్ల-తెలికుల నాయకులు రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి, యూనిట్ ఇంచార్జి నెమళ్లూరు బుజ్జి, టీడీపీ సీనియర్ నాయకులు కొలత్తూరు కుమార్, పేటుపాకం ఆర్ముగం, గుడిసి ప్రకాష్, గంగన్నగారి కిరణ్, తెలుగు యువత నేత వంకాయల సిద్దులయ్య, ఆర్కాడు ఉపేంద్ర, జె.గణేష్, ఆర్లపాకం హరి, వి.సుబ్రమణ్యం, కలత్తూరు చెంచయ్య శెట్టి తదితరులు ఉన్నారు.

జనన, మరణ రికార్డులు సక్రమంగా నిర్వహించండి

-డిప్యూటీ డైరెక్టరు శ్రీనివాసరావు

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: జనన, మరణ రికార్డులు సక్రమంగా నిర్వహించాలని పురపాలకశాఖ డిప్యూటీ డైరెక్టరు ఎం.శ్రీనివాసరావు ఆదేశించారు. ఈ మేరకు ఆయన శుక్రవారం శ్రీకాళహస్తి పురపాల సంఘం కార్యాలయంలో జనన, మరణ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పుర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రికార్డులు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. జనన, మరణ రికార్డుల్లో తప్పులు లేకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల సలహాలు, సూచనలు తీసుకోవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పురపాలక సంఘం కమిషనరు బి.బాలాజీ నాయక్, ఏఎస్ వో గజలక్ష్మి, హెల్త్ అసిస్టెంటు బి.బాబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బోయకొండలో ఆషాడ మాస ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర - చౌడేపల్లి : మండలంలోని శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మకు రెండో వారం ఆషాడ మాస పూజలు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు ప్రతి సంవత్సరము ఆషాడ మాసం వచ్చిన మొదటి రోజు నుంచి ఆఖరి వరకు ఆషాడ మాస పూజలు అత్యంత వైభవంలో నిర్వహించటం ఆనవాయితి భక్తులకు అమ్మవారి పసుపు ప్రత్యేకమైనదని మహిళలు పూజలో పాల్గొని పసుపు ముద్దలను అమ్మవారికి సమర్పించుతారు ప్రతి శుక్రవారం రావు కాల అభిషేక పూజలతో పాటు అలంకరణ కూడా అత్యంత వైభవంగా చేస్తారు అమ్మవారికి ఆలయ ఈవో చంద్రమౌళి భక్తులకు సౌకర్యార్థంగా తీర్థ ప్రసాదాలు పసుపు కుంకుమ పూలు గాజులు మహిళలకు పూజలో పాల్గొన్న వారికి అందజేస్తారు ఈ కార్యక్రమంలో అర్చకులు గంగిరెడ్డి కృష్ణప్ప సుధాకర్ రాజన్న దాము బాబు ప్రసాద్ మరియు ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కళకళలాడిన వారపు సంత

- సంతలో దుకాణాలు ఏర్పాటు చేసిన వ్యాపారస్తులు

- అధిక సంఖ్యలో విచ్చేసి కొనుగోలు చేసిన ప్రజలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : గత రెండు సంవత్సరాల తరువాత మరలా శ్రీకాళహస్తి వారపు సంత ఇటు దుకాణదారులు, అటు కొనుగోలుదారులతో కళకళలాడింది. శ్రీకాళహస్తి శుక్రవారం సంత శుక్రవారం నుంచి ప్రారంభం కావడంతో వ్యాపారస్తులు అనేక ప్రాంతాలనుంచి వచ్చి సంతనందు దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు. పట్టణంలోని ప్రజలు శుక్రవారం సంత నందు నిత్యావసర సరుకులు ఒకే చోట దొరుకుతాయని, తక్కువ ధరకే వస్తువులు దొరుకుతాయని ఉద్దేశంతో వారపు సంత నందు ప్రజలు వస్తువులు కొనడానికి ఆసక్తి చూపుతున్నారు. దీంతో శుక్రవారపు సంత నందు ప్రజల కోలహాలతో శుక్రవారం సంత నిండుగా కనిపించింది. కొనుగోలుదారులు మాట్లాడుతూ గతంలో శుక్రవారం సంతా కరోనా సమయంలో ఎత్తివేసి మరలా 30వ తేదిన ప్రారంభించడం ఆనందంగా ఉంది అంటూ ఆనందం వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తి నగరంలో అధిక ధరలకు కూరగాయలు వ్యాపారస్తులు అమ్ముతున్నారని, దీంతో కూరగాయలు కొనాలంటే కష్టంగా ఉందని, ప్రజల సమస్యలను అర్థం చేసుకొని నేడు మార్కెట్ కమిటీ చైర్మన్ జ్ఞానాంబ వారి మధు రెడ్డి, సభ్యులు, శుక్రవారం సంత ఏర్పాటు చేయడం అభినందన దగ్గర విషయమని లబ్ధిదారులు తెలియజేశారు.

ఎత్తైన కొండలు, గుట్టల్లో జగనన్న కాలనీలా: పులివర్తి సుధారెడ్డి

విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి మండలం, డోర్ణకంబాల పంచాయితీలో దొంగ ఓట్లు పరిశీలించ దానికి వస్తే అపురూపమైన ఘట్టం ఆవిష్కృతమైందని తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. కొండలు, గుట్టలు చూపించి జగనన్న కాలనీ అని చెప్పి ఇళ్ల ఇచ్చేశాం, స్థలాలు ఇచ్చేశామని సేవ చేసినట్లు భావించడం చాలా అన్యాయమని ఆమె పేర్కొన్నారు. ధ్యాన మందిరం, సచివాలయం, లైబ్రరీ, పసువుల ఆసుపత్రులు అన్ని ఆ గుట్టలో కట్టుకోవాలని సలహా ఇచ్చారు. మిమ్మల్ని నమ్మిన ప్రజ లను మోసం చేయవద్దని హితవు పలికారు. రూ. 400 కోట్లు రూపాయలతో అభివృద్ధి చేశానంటారు, అభివృద్ధి అంటే ఇదేనా అని ప్రశ్నించారు. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత నివాసయోగ్యమైన చోట స్థలాలు ఇస్తామని భరోసా ఇచ్చారు. గ్రామాల్లో అక్రమంగా ఆస్తులు తీసుకుని సచివాలయం కట్టాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. గుట్టలు కొండల్లో సచివాలయాలు, ధ్యాన మందిరం, లైబ్రరీ, పశువుల ఆసుపత్రులు నిర్మించుకుంటే ఎవరికి అభ్యంతరం ఉండదన్నారు. ప్రతి పంచాయతీ, ప్రతి గ్రామంలో ఇలాంటి అన్యాయాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే ప్రజల్లో తిరగడం మానేశారన్నారని ఒక ఓటరుగా ప్రశిస్తున్నా సమాధానం చెప్పి తీరాల్సిందేనని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

స్విమ్స్ డైరెక్టర్‌గా శ్రీమతి సదా భార్గవి బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర - తిరుపతి : టీటీడీ జేఈవో సదాభార్గవి శుక్రవారం సాయంత్రం స్విమ్స్ ఫుల్ అడిషనల్ చార్జ్ డైరెక్టర్, మరియు వైస్ ఛాన్సలర్ గా బాధ్యతలు స్వీకరించారు. స్విమ్స్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న డాక్టర్ వెంగమ్మ శుక్రవారం ఉద్యోగ విరమణ చేశారు. డైరెక్టర్, విసి గాకూడా కొనసాగుతున్న ఆమె స్థానంలో శ్రీమతి సదా భార్గవిని ఫుల్ అడిషనల్ చార్జ్ డైరెక్టర్, విసిగా నియమిస్తూ టీటీడీ ఈవో ఎవి ధర్మారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈమేరకు శ్రీపద్మావతి విశ్రాంతి గృహంలో డాక్టర్ వెంగమ్మ నుండి సదా భార్గవి బాధ్యతలు స్వీకరించారు.

గూడూరు గెలుపుకు దిశానిర్దేశం

విశాలాంధ్ర-చిల్లకూరు: గూడూరు అసెంబ్లీ ఎన్నికల్లో యంయల్ఏ గా పాశిం సునీల్ కుమార్ గెలుపుకు నారాలోకేష్ యువగళం కార్యక్రమంలో శుక్రవారం వరగలి సమీపంలో జరిగిన సమావేశంలో దిశానిర్దేశం చేశారు. గడప గడపకు తిరగాలని, ఓటరు లిస్టులో అవకతవకలు గుర్తించి తగుచర్యలు తీసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.

ఎక్సైజ్ వాహనాల వేలం ద్వారా రూ.2 లక్షల 27వేలు ఆదాయం

విశాలాంధ్ర - వి.కోట : వి.కోట అర్బన్ పోలీసు స్టేషన్ పరిధిలో అక్రమ సారా తరలింపులో పట్టుబడిన ఒక ఇన్నోవా కారు, ఒక టివిఎస్ మొపెడ్ వాహనాలను శుక్రవారం స్థానిక పోలీసుస్టేషన్‌లో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆయేషా బేగం ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ వేలం ద్వారా ఎక్సైజ్ శాఖ కు రూ, 2 లక్షల 60 వేల పైచిలుకు ఆదాయం వచ్చింది.అందులో ఇన్నోవా వాహనం రూ, 2లక్షల 21 వేల తో పాటు అదనంగా పద్దెనిమిది శాతం జీఎస్టీ అలాగే టివిఎస్ మొపెడ్ కు వేలం ద్వారా రూ,6 వేల ఐదు వందల రూపాయలు రాగా అదనంగా మరో పద్దెనిమిది శాతం జీఎస్టీ చెల్లించి వేలంలో ఇరువురువ్యక్తులుదక్కించుకున్నారు. కార్యక్రమంలో అర్బన్ సిఐ ఎం. ఆశీర్వాదం పాల్గొన్నారు.

ప్రతి విద్యా సంస్థ నందు పోలీసులు

- ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు

విశాలాంధ్ర - తిరుపతి : ప్రైవేటు విద్యాసంస్థల యాజమాన్యాల వద్ద నుండి అక్రమ వసూళ్లకు పాల్పడే వారిపై ఉక్కు పాదం.ప్రతి విద్యా సంస్థ వద్ద ఒక సలహా/ఫిర్యాదుల పెట్టెను ఏర్పాటు చేస్తున్న పోలీసులు, విద్యార్థులు ఎవరైనా మీసమస్యల గురించి ఇక్కడ ఫిర్యాదు చేయవచ్చు, వెంటనే ఆ సమస్య పరిష్కారం చేయబడుతుంది.స్కూలు/కాలేజీ బస్సులు, స్కూలు ఆటోలు తప్పనిసరిగా ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించాలి. అతిక్రమించినచో కఠిన చర్యలు తప్పవు.ఈవ్ టీజింగ్ చేసే అకతాయిలపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవు.తిరుపతి ట్రాఫిక్ పోలీసులు ఐఐటి తిరుపతి వారితో నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేయుటకు ఒప్పందం. త్వరలోనే అమలు చేయనున్న సమిష్టి కార్యాచరణ.జిల్లా ఎస్పీపి. పరమేశ్వరరెడ్డి,ఆదేశాల మేరకు అదనపు శాంతి భద్రతలు. ,ఎస్పీ కులశేఖర్ వెల్లడి.జిల్లా ఎస్పీపి. పరమేశ్వర రెడ్డి ఐపీఎస్., ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ కులశేఖర్ వారు శుక్రవారం నాడు పోలీస్ అతిథిగృహం కాన్ఫరెన్స్ హాల్ నందు తిరుపతి ప్రైవేట్ విద్యా సంస్థల యాజమాన్యాల వారితో నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన సందర్భంగా ఇప్పుడు పాటిస్తున్న నియమ నిబంధనలను అడిగి తెలుసుకుని, ఇంకా మెరుగుపరచుకోవాల్సిన తీసుకోవలసిన జాగ్రత్తల గురించి సూచనలు, సలహాలు చేయడం జరిగింది.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ శ్రీ కులశేఖర్ గారు మాట్లాడుతూ ప్రభుత్వ నియమ నిబంధనలను పూర్తిగా పాటించి విద్యాసంస్థల యాజమాన్యం వారు బావి భారత పౌరులైన నేటి పిల్లలను తీర్చిదిద్దే బాధ్యత మీపై ఉన్నదని, తదనుగుణంగా మీరు స్కూల్/కాలేజ్ బస్సులను తరచుగా తనిఖీ చేసుకుంటూ డ్రైవర్ల యొక్క పనితీరును సమీక్షించుకుంటూ ఆ పిల్లలను సురక్షితంగా కాపాడుకోవాల్సిన ఆవశ్యకత గురించి వారికి వివరించారు. ఎవరైనా ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాల వద్ద నుండి అక్రమ వసూళ్లకు పాల్పడితే వారిపై ఉక్కు పాదం మోపి కఠినమైన క్రిమినల్ కేసులను నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.ప్రతి స్కూల్ కాలేజ్ ప్రాంగణం వద్ద పోలీసు వారు ఫిర్యాదుల సలహా పెట్టెను ఏర్పాటు చేస్తున్నాము ఆఫిర్యాదులను ఎప్పటికప్పుడు సదరు పోలీస్ స్టేషన్ల లు స్వీకరించి, పరిష్కరించడం జరుగుతుంది. ఫిర్యాదుదారుల యొక్క వివరాలను గోప్యంగా ఉంచి వారికి పూర్తి రక్షణ కల్పిస్తామని అన్నారు.స్కూల్ పిల్లల ఆటోలు ఎక్కువమంది పిల్లలను ఆటో నందు ఎక్కించుకోవడం వలన ఏదైనా జరగరాని సంఘటన జరిగితే ఎక్కువగా ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉంటుంది. కాబట్టి దయ చేసి స్కూల్ ఆటోల డ్రైవర్లు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని తక్కువ మంది పిల్లలను మాత్రమే స్కూలుకి తీసుకుని వెళ్లి సురక్షితంగా ఇంటికి చేర్చవలసిన బాధ్యత మీపై ఉన్నదని మనవి చేశారు.విద్యాసంస్థల బస్సులకు ఖచ్చితంగా ఫిట్నెస్ సర్టిఫికెట్, ఇన్సూరెన్స్, డ్రైవర్‌కు హెవీ డ్రైవింగ్ లైసెన్స్ ఉండి తీరాలి. స్కూల్ బస్సుల డ్రైవర్లను యాజమాన్యం వారు తరచుగా తనిఖీ చేసి వారు ఫిట్‌గా ఉంటేనే విధులకు అనుమతినివ్వాలని కోరారు.విద్యార్థినులతో ఉపాధ్యాయులు, సిబ్బంది, సహచర విద్యార్థులు ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తించినట్లయితే వారిపై దిశాఫోక్సో చట్టం కింద క్రిమినల్ కేసు నమోదు చేసి అత్యంత కఠినమైన శిక్షలు పడేలాగా చేస్తామని హెచ్చరించారు. మైనర్ బైక్ రైడింగ్, ట్రిపుల్ రైడింగ్, డ్రైవింగ్ లైసెన్స్ లేని విద్యార్థులు ఎవరైనా ద్విచక్ర వాహనాలను నడుపుకుంటూ పాఠశాల కళాశాలకు వచ్చినట్లయితే ఆవిద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులపై కూడా చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, విద్యా సంస్థల యాజమాన్యం వారితో పాటు తల్లిదండ్రులకు హెచ్చరికలు ఇచ్చారు.ప్రస్తుతం తిరుపతి నగరంలో శ్రీనివాస సేతు పనులు పూర్ణకుంభం సర్కిల్ వద్ద జరుగుతున్న విషయం మనకు తెలిసిందే. అందువలన ట్రాఫిక్ డైవర్షన్ మరిన్ని రోజులు కొనసాగుతుంది దయచేసి ఈ విషయాన్ని గమనించి కళాశాల పాఠశాల యాజమాన్యం వారు వారి బస్సులను ముందుగానే పంపించి విద్యార్థులు సకాలంలో గమ్యాన్ని చేరుకునే లాగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ప్రతి స్కూల్ కాలేజ్ ముందర రోడ్డు మీద స్కూల్ జోన్ అనే ఒకసూచిక బోర్డును ఏర్పాటు చేసి రోడ్డుమీద జీబ్రా క్రాసింగ్ మార్కింగ్ వేయాలని స్కూల్ల యాజమాన్యం వారిని ఆదేశించారు. అలా చేయడం వలన ప్రతి ఒక్క డ్రైవర్ గమనించి నెమ్మదిగా వాహనాలను నడపడం వలన రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు. స్కూల్ జోన్ నందు ఎవరైనా రాష్ డ్రైవింగ్ చేస్తే అటువంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు .తిరుపతి జిల్లా పోలీస్ వారు ఐఐటి తిరుపతి వారితో తిరుపతి నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేయుటకు ఒప్పందం చేసుకోవడం జరిగింది. శ్రీనివాస సేతు ఫ్లైఓవర్ పనులు పూర్తయిన తర్వాత అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞా నాన్ని ఉపయోగించి మరింత మెరుగైన ట్రాఫిక్ క్రమబద్ధీకరణను సాధించి తిరుపతి నగరంలో ట్రాఫిక్ సమస్య లేకుండా చేస్తామని అంతవరకు విద్యాసంస్థల యాజమాన్యం వారు గమనించి తిరుపతి పోలీస్ వారికి సహకరిస్తారని ఈ సందర్భంగా అదనపు ఎస్పీ కులశేఖర్ కోరారు.ఈ కార్యక్రమానికి తిరుపతి ట్రాఫిక్ డిఎస్పి నరసప్ప, తిరుపతి పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు సోమశేఖర్ రెడ్డి, సభ్యులు శంకర్ రెడ్డి, కామరాజు, ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, మెంబర్లు కుప్పయ్య, విశ్వనాథరెడ్డి, శేషారెడ్డి మరియు తిరుపతి నగరంలోని విద్యా సంస్థల యాజమాన్యాల వారు పాల్గొన్నారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

జిల్లాలో మామిడికి గిట్టుబాటు ధరగా రూ.12 నిర్ణయం

ఉల్లంఘించిన ఫ్యాక్టరీలను సీజ్ చేస్తామని కలెక్టర్ హెచ్చరిక

విశాలాంధ్ర -చిత్తూరు: జిల్లాలో మామిడి రైతులకు మేలు చేసే రీతిలో తోతాపురి మామిడి పంటకు గిట్టుబాటు ధర దిశగా జిల్లా యంత్రాంగం అడుగులు వేస్తోందని, ఒక కేజీ తోతాపురి మామిడి ధర రూ.12.00 గా నిర్ణయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్ తెలిపారు.శుక్రవారం స్థానిక జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో మామిడికి గిట్టుబాటు ధరపై సంబంధిత అధికారులతో కలసి జిల్లా కలెక్టర్ విలేకరులతో సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ మామిడి సీజన్ లో జిల్లాలోని మామిడి ప్రాసెసింగ్ యూనిట్లకు ఇప్పటి వరకు మన జిల్లాతో పాటు సరిహద్దులోని రాష్ట్రాలు, జిల్లాల నుండి మామిడి పంటను దిగుమతి చేసుకోవడం జరిగేదని, వీటి ధర తక్కువగా, నాణ్యత కాస్త మెరుగ్గా ఉన్న కారణంగా గతంలో రెండు మార్లు తోతాపురి మామిడి పంటకు జిల్లా యంత్రాంగం నిర్ణయించిన ధరలు స్థిరంగా కొనసాగించడం వీలుపడలేదని తెలిపారు. ప్రస్తుతం జిల్లా సరిహద్దులో ఉన్న ప్రాంతాలలో మామిడి పంట కోత పూర్తి అయినదని, మన జిల్లాలో పంట దిగుబడి పూర్తి నాణ్యతతో ఉన్నందున, మామిడి రైతులు, ఫ్యాక్టరీ యజమానులతో సమావేశం ఏర్పాటుచేసి ట్రాన్స్‌పోర్టేషన్ చార్జీలు కాక, ఒక కేజీ తోతాపురి మామిడి గిట్టుబాటి ధర రూ.12. 00గా ప్రభుత్వ, జిల్లా యంత్రాంగం నిర్ణయించడం జరిగిందన్నారు. జూలై 1 నుండి ఈ ధరలు అమలులో ఉంటాయని, క్షేత్రస్థాయిలో అధికారులను నియమించి ధరల అమలును పరిశీలించడం జరుగుతుందని, ఉల్లంఘించిన వారి ఫ్యాక్టరీ, మండీలను, ర్యాంప్ లను సీజ్ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. గతంలో గిట్టుబాటు ధర నిర్ణయించిన కొందరు వ్యాపారస్తులు ఫ్యాక్టరీ యజమానులు దీన్ని అమలు చేయలేదని, గతంలో ఇతర ప్రాంతాల నుంచి మామిడికాయలు రావడంతో నిర్ణయించిన మద్దతు ధరకు వ్యాపారస్తులు ఫ్యాక్టరీ యజమానులు కొనుగోలు చేయలేదన్నారు. అయితే ఈసారి తోతాపురి మామిడి రకానికి నిర్ణయించిన మద్దతు ధరను కచ్చితంగా వ్యాపారస్తులు ఫ్యాక్టరీ యజమానులు చెల్లించాల్సిందేనని, రైతులకు ఒక్క రూపాయి తగ్గించినట్లు తెలిసిన పరిణామాలు తీవ్రంగా ఉంటాయన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనుమతుల్లేని ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులను చేర్చవద్దు : ఎంఈఓ

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలోని మండల విద్యా వనరుల కేంద్రం నందు ఎంఈఓ కేశవరెడ్డి శుక్రవారం రోజున విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ పరిధిలో ఉన్న మోడల్ ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ పాఠశాలలకు 2003 2024 కు సంబంధించి ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు అనుమతులు రద్దు చేయడానికి సిఫారసు చేయడం జరిగిందని అందువలన ఈ పాఠశాల నందు విద్యార్థులను చేర్చకుండా తల్లిదండ్రులు వారి పిల్లల టీసీలు తీసుకుని అనుమతులు ఉన్న పాఠశాలలో చేర్చుకోవాలని సూచించడం జరిగింది. అదేవిధంగా పట్టణ పరిధిలో ఉన్న మరొక ప్రైవేట్ పాఠశాల బీకే ప్రిన్స్ కు ఒకటవ తరగతి నుండి ఏడో తరగతి వరకు మాత్రమే అనుమతులు ఇవ్వడం జరిగిందని యాజమాన్యం ఎనిమిది తొమ్మిది పది తరగతులు నిర్వహించడానికి విద్యార్థులను చేర్చుకుంటున్నట్లు మా దృష్టికి రావడం జరిగిందన్నారు పై విషయాన్ని గమనించి తల్లిదండ్రులు ప్రభుత్వ అనుమతులు ఉన్న పాఠశాలలలోని విద్యార్థులను చేర్చాలని సూచించడం జరిగింది ప్రభుత్వ విద్యాశాఖ నిబంధనలను ఏ ప్రైవేట్ పాఠశాల అయినా ఉల్లంఘిస్తే అటువంటి పాఠశాలపై వేటు వేయడం జరుగుతుందన్నారు.

జగనన్న సురక్షను సద్వినియోగం చేసుకోండి: ఎంపీడీవో

విశాలాంధ్ర - గంగవరం : జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో తాజ్ మస్రూర్ అన్నారు. శనివారం మండలం కీలపట్ల మరియు గంద్రాజుపల్లి -1 గ్రామ సచివాల యాల పరిధిలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో తాజ్ మస్రూర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజలకు అవసరమైన ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్ ఆదాయం సర్టిఫికేట్ బర్త్ సర్టిఫికేట్ మరణ ధ్రువీకరణ పత్రము వివాహ ధ్రువీకరణ పత్రము మ్యుటేషన్, ట్రాన్సాక్షన్లు మరియు కరెక్షన్లు కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రము ఆధార్ నందు మొబైల్ అనుసంధానము పంట సాగుదారుల హక్కు పత్రాలు హౌస్ హెల్డ్ స్ప్లిట్ కొత్త రేషన్ కార్డు మరియు రేషన్ కార్డు విభజన డాక్యుమెంట్లను జారీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సర్వీసులకు సర్వీస్ ఛార్జీలను సైతం రద్దు చేయడం జరిగిందని తెలిపారు ప్రజాప్రతినిధులు అధికారులు సచివాలయ ఉద్యోగులు వాలంటీర్లు వారి పరిధి మేరకు ఈ కార్యక్రమంలో భాగస్వాములవుతారని తెలిపారు ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని తమకు అవసరమైనటువంటి ధ్రువీకరణ పత్రాలను క్యాంపులను పాల్గొని పొందవలసినదిగా పేర్కొన్నారు.

వెదురుకుప్పంలో పిచ్చికుక్క దాడి..?

సుమారు 20 మందికి గాయాలు - చికిత్స కోసం రుయా ఆసుపత్రికి సిఫార్సు

విశాలాంధ్ర-వెదురుకుప్పం : మండల కేంద్రంలో పిచ్చి కుక్క దాడి చేసిన ఘటనలో సుమారు 20 మందికి గాయాలయినట్లు స్థానికులు చెప్పారు.శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం 4 గంటల వరకు పలుప్రాంతాల నుంచి మండల కేంద్రం కు వచ్చిన పలువురిని పిచ్చి కుక్క కరిచినట్లు చెప్పారు.చికిత్స నిమిత్తం పచ్చికాపల్లం ప్రభుత్వాసుపత్రి కి వెళ్లారు.అక్కడి వైద్యులు ప్రాథమిక చికిత్స చేసి మెరుగైన చికిత్స నిమిత్తం తిరుపతి రూయకు సిఫార్సు చేసినట్లు సమాచారం. పిచ్చి కుక్క ఇందరిని ఉదయం నుంచి సాయంత్రం వరకు చిన్న పెద్దలు గాయపడుతున్నా సంబంధిత అధికార యంత్రాంగం స్పందించి చర్యలు తీసుకోకపోవడం పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇదే విషయమై స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు ప్రావీన వివరణ కోరగా మధ్యాహ్నం ఒంటిగంట వరకు 11 మంది ఆసుపత్రి కి వచ్చారన్నారు. ప్రాథమిక చికిత్స అనంతరం పిచ్చికుక్క కాటు ప్రమాదం కాబట్టి తిరుపతి రూయకు సిఫార్సు చేసినట్లు చెప్పారు.

తేనెటీగలు దాడి

విశాలాంధ్ర - కార్వేటినగరం : కారునగరం మండలం పరిధిలోని కొత్తూరు గ్రామంలో జనసేన సమీక్ష సమావేశం అనంతరం శుక్రవారం కృష్ణాపురం జలశయాన్ని పరిశీలించడానికి వెళ్లిన జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు పసుపులేటి హరిప్రసాద్,జీడి నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి పొన్న యుగంధర్, జనసేన కార్యకర్తలు గుర్తుతెలియని వ్యక్తులు రాయి విసరడంతో కృష్ణాపురం జలసాయం వద్ద తేనెటీగల పుట్ట కదిలి జనసేన హరిప్రసాద్, యుగం ధర్, జనసేన కార్యకర్తలపై తేనెటీగలు దాడి చేసింది. ఈ దాడుల్లో గాయపడిన జనసేన కార్యకర్తలు నవీన్ నరేష్ పురుషోత్తం వెంకటాద్రి పొన్న యుగంధర్ లు కార్వేటినగరం సిహెచ్ లో చికిత్స పొందుతున్నారు. డాక్టర్ మురళి మాట్లాడుతూ చికిత్స అందిస్తున్నామని తెలిపారు.

మండల జెసిఎస్ ఇంచార్జిగా పురందరు నియమకం

విశాలాంధ్ర - కార్వేటినగరం: కార్వేటినగరం మండలం జేసిఎస్ ఇన్చార్జిగా ఆలత్తూరు గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు పాలూరు పురందర్ ను నియమిస్తూ న్నట్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒక ప్రకటన విడుదల చేసింది. పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నియమికం చేపట్టినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా పురందర్ మాట్లాడుతూ నాకు బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర వైసీపీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. అలాగే నా నియమకానికి సహకరించిన రాష్ట్ర మహిళా నాయకు రాలు శ్రీమతి కృపాల లక్ష్మికి, ఎంపీపీ లతబాలాజీ కి, మండల పార్టీ కన్వీనర్ శేఖర్ రాజుకు, సర్పంచ్ ధనంజయ వర్మకు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఎన్నికైన జెసిఎస్ ఇన్చార్జిగా శుక్రవా రం ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ లతబాలాజీ ఆధ్వర్యంలో సెలవులకు ఘనంగా సన్మానిం చారు .ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ శేఖర్ రాజు, స్థానిక సర్పంచ్ ధనంజయ వర్మ, మండల కో ఆప్షన్ మెంబర్ పట్నం ప్రభాకర్ రెడ్డి, సర్పంచులు శేఖర్ రెడ్డి, ఈశ్వరయ్య,నాయకులు చందు రాజు,ధర్మయ్య, ధనంజయలు తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టులో తొలితెలుగు తీర్పు పట్ల హర్షం

విశాలాంధ్ర - పలమనేరు : తెలంగాణ హైకోర్టు తెలుగులో 44పేజీల తీర్పు వెలువరించడం పట్ల తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి.తులసినాదంనాయుడు హర్షం ప్రకటించారు. ఇలాగే క్రింది న్యాయ స్థానాలు అన్నిటిలోనూ వాదన ప్రతి వాదనలు తీర్పులు అన్ని తెలుగులో వెలువరించాలన్నారు.ప్రభుత్వాలు కూడా ఉత్తర్వులను తెలుగులోనే వెలువరించాలని ప్రభుత్వ కార్యకలాపాలన్నీ కూడా తెలుగులో నిర్వహించినప్పుడే తెలుగు భాష మనుగడ సాగిస్తుందన్నారు.

జగనన్న సురక్ష సభ ఏర్పాట్లు పరిశీలించిన జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర - పుంగనూరు: రాష్ట్ర వ్యాప్తంగా జులై ఒకటో తేదీ నుండి ప్రారంభం కానున్న జగనన్న సురక్ష కార్యక్రమం చిత్తూరు జిల్లా కు సంబంధించి పుంగనూరు మార్కెట్ కమిటీ ప్రాంతంలో జిల్లా పరిషత్ సీఈవో ప్రభాకర్ రెడ్డి ఏర్పాట్లు చేస్తుండగా శుక్రవారం రోజున జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు సభా ప్రాంగణాన్ని పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగిందని ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు మేలు చేసే విధంగా 11 సేవలు అందించే అవకాశం ఉన్నదని తెలియజేశారు. పుంగనూరులో జగనన్న సురక్ష కార్యక్ర మాన్ని భారీ బహిరంగ సభ వేదిక ద్వారా రాష్ట్ర మంత్రివర్యులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రారంభించడం జరుగుతుందని తెలియ జేశారు.అన్నిశాఖల అధికారులు ఈకార్యక్రమంపైదృష్టిపెట్టి విజయ వంతంచేయడానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి మధుసూదన్‌రెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ పెద్దిరెడ్డి ఎంపీపీ భాస్కర్ రెడ్డి జెడ్పిటిసి గ్రామ ప్రసన్న చంద్రారెడ్డి యాదవ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అమర్నాథ్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ హలీం భాష వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కరెంటు చార్జీలు పెంచిన సీఎంను గద్దె దించాలి

- అఖిలపక్ష పార్టీలు పిలుపు

విశాలాంధ్ర -చిత్తూరు : విద్యుత్ చార్జీలను పెంచి ప్రజలపై మోయలేని భారం మోపిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని గద్దె దించాలని అఖిలపక్ష పార్టీలు సిపిఐ ,సిపిఎం, జనసేన ,కాంగ్రెస్, ప్రజాసంఘాల పిలుపునిచ్చాయి.విద్యుత్ చార్జీలను తగ్గించాలని కోరుతూ రాష్ట్రంలోని అఖిలపక్షం పార్టీల పిలుపు మేరకు చిత్తూరులో అఖిలపక్ష పార్టీలు సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, జనసేన , ప్రజా సంఘాలు సిపిఐ నగర కార్యదర్శి వి.సి. గోపీనాథ్ నాయకత్వంలో చిత్తూరులోని గాంధీ రోడ్ లో ఉన్న విద్యుత్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ధర్నాలో సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ .నాగరాజు, సిపిఎం చిత్తూరు జిల్లా కార్యదర్శి వాడ .గంగరాజు, కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఏం .గోవర్ధన్ రెడ్డి ,జనసేన జిల్లా పార్టీ కార్యదర్శ దేవినేని యశ్వంత్, లు మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి ప్రతిపక్షంలో ఉంటూ పాదయాత్ర చేస్తూ ఐదున్నర కోట్ల మంది ప్రజలకు కరెంట్ చార్జీలు పెంచబోమని హామీ ఇచ్చి ప్రజల ఓట్లతో అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాల కాలంలో ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోగా నాలుగు సంవత్సరాల కాలంలో ఏడుసార్లు కరెంట్ చార్జీలను రకరకాల పేరుతో పెంచి సామాన్య ,మధ్యతరగతి ప్రజల పైన కోట్ల రూపాయలు భారాన్ని మోపడాన్ని అఖిలపక్ష పార్టీలు తీవ్రంగా విమర్శించాయి. గతంలో అధికారంలో ఉన్న చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కరెంట్ చార్జీలు పెంచిందన్న నెపంతో ఆందోళనలో చేసినటువంటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఏ ముఖం పెట్టుకొని ప్రస్తుతం విద్యుత్ ఛార్జీలు పెంచినారని ఐదున్నర కోట్ల మంది ప్రజలకు సూటిగా సమాధానం చెప్పాలని నిలదీశారు . రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధిని మరిచి ప్రజలపై పన్నులు వేస్తూ చివరికి చెత్త పైన కూడా పన్ను వేసి రాష్ట్ర ప్రజలని దగా మోసం చేస్తున్నారని విమర్శించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ బిజెపి ప్రభుత్వం రాష్ట్రాలు ఇస్తున్నటు వంటి అప్పులకు లాలూచీపడి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ విద్యుత్ సంస్కరణ పేరుతో ప్రజల పై భారం మోపడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. ప్రజల ఆగ్రహాన్ని చవి చూడక ముందే పెంచిన కరెంట్ చార్జీలను ట్రూ అప్ చార్జీలను స్మార్ట్ మీటర్ల పేరుతో వినియోగదారులను మోసం చేస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు వ్యవహారాన్ని మానుకోవాలని డిమాండ్ చేశారు. పెంచిన కరెంట్ చార్జీలను తగ్గించకపోతే రాష్ట్రంలో మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టడం జరుగుతుందన్నారు . ప్రజల కోరిక మేరకు కరెంట్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో అఖిలపక్ష పార్టీలు ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో ప్రజలను చైతన్య పరిచి పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాటాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి బీసీ గోపీనాథ్ పార్టీ నాయకులు మణి,ఏఐటీయూసీ నాయకులు దాసరి చంద్ర ,ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి కే విజయ గౌరీ కాంగ్రెస్ పార్టీ జిల్లా బి సీ అధ్యక్షులు రావూరి పూర్ణచంద్ర, కాంగ్రెస్ బీ సీ సెల్ స్టేట్ కోఆర్డినేటర్స్ బండ్ల సుబ్బరాయులు ,సిఐటియు జిల్లా అధ్యక్షులు పి. చైతన్య, జిల్లా కార్యదర్శి కే సురేంద్రన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విభాగ నాయకుల విక్టోరియా,జమీలాబి, రఘు ,కుమారి, కవిత ,శ్యామల ,లతా రెడ్డి , కాంగ్రెస్ నాయకులు బంగ్లా సుబ్బరాయుడు జనసేన నాయకులు హేమాద్రి నాయుడు తదితరులు పాల్గొన్నారు.ధర్నా అనం తరం ఏపీఎస్ పీ డీసీఎల్ డి ఈ కి వినతి పత్రం సమర్పించారు.

పెంచిన చార్జీలు తగ్గించకుంటే ప్రభుత్వం పతనం తప్పదు: టి.జనార్దన్

పుంగనూరులో: రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాలుగా వరుస క్రమంలో విద్యుత్ చార్జీలు పెంచడం ఆనవాయితీగా మారిందని చార్జీలు తగ్గించకపోతే పతనం తప్పదని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి టి. జనార్దన్ హెచ్చరించారు. విద్యుత్ చార్జీలు పెంచడాన్ని నిరసిస్తూ, సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు పట్టణ సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం ఎడిఈ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచమని చెప్పిన ముఖ్యమంత్రి మాట తప్పారని మడమ తిప్పారని పేర్కొన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా సర్ చార్జీ ,ట్రూ అప్ చార్జీ ,సర్దుబాటు చార్జి , అంటూ రక రకాల గా ప్రజలపై విద్యుత్ భారాల్ని మోపుతున్నారని తెలిపారు.గతంలో 70 ,నెలచార్జీ వస్తుండగా నేడు 700 దాకా చార్జీలు10 రెట్లు పెంచేశారని అన్నారు. గతంలో టిడిపి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు వలనే పతనమై పోయిందని చార్జీలు తగ్గించకుంటే ఈ ప్రభుత్వాన్ని కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు. పెంచిన విద్యుత్ చార్జీలు తక్షణం తగ్గించాలని డిమాండ్ చేశారు.. ఈ సందర్భంగా విద్యుత్ కార్యాలయం వద్ద సిపిఐ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమం కొనసాగించారు.. అనంతరం అసిస్టెంట్ డివిజన్ ఇంజనీర్ రవికుమార్ కు వినతిపత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి రామ్మూర్తి, సహాయ కార్యదర్శి శ్రీరాములు నగర కార్యవర్గ సభ్యులు కృష్ణ, మంజు, అయ్యప్ప,భాష బాబు ,తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో ఎస్సీలపై దాడులు పెరిగాయి

విశాలాంధ్ర - పలమనేరు : స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం ఉదయం పలమనేరు నియోజకవర్గం అధ్యక్షులు నాగరాజు గిరిబాబు ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ... ఈ ప్రభుత్వం వచ్చాక ఎస్సీలపై దాడులు పెరిగాయని తెలిపారు. అదేవిధంగా ఎస్సీ,ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల దుర్వినియోగం అయ్యాయ న్నారు. రాష్ట్రంలో ఎస్సీలు ఎస్టీల కు ఉద్దేశించిన సబ్ ప్లాన్ నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారి మళ్లించి తీరని అన్యాయం చేసిందని. అంతేకా కుండా రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు తీరని ద్రోహం చేశారన్నారు. రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తీరని అన్యాయం చేశారని ఆరో పించారు. అందుకు ప్రత్యక్ష నిదర్శనం ఎస్సీ,ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు దారిమలించి నవరత్న పథకాలకు మళ్లించడమేనని వారు ప్రధానంగా గుర్తు చేశారు. రాజ్యాంగ బద్ధంగా తగ్గాల్సిన ఫలాలు అందకుండా పోయాయని ఎందుకు ప్రధాన కారణం నవరత్నాల పేరిట వైయస్సార్సీపి ప్రభుత్వం రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనార్టీలకు తీరని అన్యాయం చేసిందని వారు ఆరోపించారు. అంతేకాకుండా గతంలో ఎన్నడూ జరిగిన విధంగా దళితులు గిరిజనులపై దాడులు తీవ్రమయ్యాయి అని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిలో శాంతిభద్రతలు పోయాయన్నారు. దళిత బాంధవుడు చంద్రన్న అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో చిన్ని,నాగరాజా,రెడ్డప్ప, ఆర్‌బిసి కుట్టి,ఖాజా ,శ్రీధర్,మదన్,బ్రహ్మయ్య పాల్గొన్నారు.

వాసు ట్రస్ట్ వారిచే విద్యా సామాగ్రి వితరణ

విశాలాంధ్ర - తిరుపతి: ఐరాల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల 35 యార్లంపల్లి నందు వాసు ట్రస్ట్ నిర్వా హకులు ఎస్ .రాజారాం మరియు ఎస్ .ఈశ్వర్ విద్యార్థినీ విద్యార్థులకు విద్యాసామాగ్రి వితరణ చేశారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు వేణుగోపాల్ రెడ్డి, దామోదర్ నాయుడు మాట్లా డుతూ వాసు ట్రస్ట్ సేవలను కొనియాడారు. అలాగే వీరి సేవలను విద్యార్థులు సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కె. అజిత, ఉపాధ్యాయులు ఎన్ .జనార్దన్, ఎన్. గాయత్రి, ఎం .సరిత, కిషోర్, మహాదేవి, కుమారి గుణసుందరి, మరియు హరిత తదితరులు పాల్గొన్నారు.

వరసిద్ధుని ఆదాయం 1,07,28,040 రూపాయలు

విశాలాంధ్ర-తిరుపతి : స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం నందు హుండీ లెక్కింపు ద్వారా 15 రోజులకు గాను 1,07,28,040 రూపాయలు, అలాగే బంగారం 92 గ్రాములు, వెండి ఒక కిలోల 200 గ్రాములు,గోసంరక్షణ హుండీ ద్వారా 8300 రూపాయలు, ఫారిన్ కరెన్సీ యూఎస్ఏ డాలర్స్ 732, ఆస్ట్రేలియా డాలర్స్ 5, మలేషియా రింగ్ ఇట్స్ 51, సింగపూర్ డాలర్స్ 20, యు. ఏ.ఈ. ధీరమ్స్ 1065 ఆదాయం వచ్చి నట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారి వెంకటేశు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఈఓలు ఎస్ వి కృష్ణారెడ్డి, రవీంద్రబాబు, విద్యాసాగర్ రెడ్డి, హేమమాలిని, హరి మాధవరెడ్డి, పర్యవేక్షకులు రవి, రంగస్వామి, యూనియన్ బ్యాంక్ కాణిపాకం శాఖ మరియు దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తేనె తీగలు దాడిలో ఒకరు మృతి

- పలువురికి గాయాలు

విశాలాంధ్ర-వెదురుకుప్పం: ప్రమాదవశాత్తు తేనెటీగలు దాడిలో ఓ రైతు మృతి చెందగా మరికొందరు గాయపడిన సంఘటన శుక్రవారం జరిగింది.వివరాలలో కెళితే..మండలంలోని రెడ్డేపల్లి కి చెందిన వెంకటముని నాయుడు తన పంటపొలాల్లో మామిచెట్ల లో ట్రాక్టర్ తో దున్నుతుండగా చెట్లు కొమ్మల్లో ఉన్న తేనె తీగలు దాడి చేశాయి. కేకలు వేయడంతో స్థానికులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. అప్పటికే ఆయన మృతి చెందినట్లు గుర్తించినట్లు చెప్పారు.ఈక్రమంలో మరి కొందరిపై తేనెతీగలు దాడి చేయడంతో గాయాల పాలయ్యారని స్థానికులు చెప్పారు.ఈ ఘటన ఆ ప్రాంతం లో సంచలనం గా మారింది.ఈ ఘటన పై ప్రభుత్వం స్పందించి రైతు కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

వినాయక స్వామి సన్నిధిలో టెక్కలి ఎమ్మెల్యే అచ్చంనాయుడు

విశాలాంధ్ర - తిరుపతి : స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దర్శనార్థం శ్రీకాకుళం జిల్లా టెక్కలి శాసన సభ్యులు మరియు రాష్ట్ర టిడిపి అధ్యక్షులు కింజరపు అచ్చంనాయుడు కుటుంబ సభ్యులతో కాణిపాకం విచ్చేశారు. వారిని ఆలయ ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి స్వాగతంపలికి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం వేద పండితులచే ఆశీర్వచనం, స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసా దాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్ష కులు రంగ స్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాబు, దేవస్థానం మాజీ చైర్మన్ మణి నాయుడు, మండల అధ్యక్షులు గిరి ధర్ బాబు, మాజీ జెడ్పిటిసి లతా, మాజీ ఎంపీటీసీ దయానందమండడి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభను విజయవంతం చేయాలి: ఎమ్మెల్యే

విశాలాంధ్ర -చిత్తూరు: చిత్తూరు నగరంలో ఈనెల నాల్గవ తేదీన జరగనున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సభను విజయవంతం చేయాలని పూతలపట్టు ఎమ్మెల్యే ఎమ్మెస్ బాబు పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేపట్టిని విధంగా జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. ప్రతి కుటుంబానికి ఏదో విధంగా ప్రభుత్వపరంగా లబ్ధి చేకూరిందన్నారు. ముఖ్యంగా చిత్తూరు జిల్లాలో పాడి రైతులకు చేయూతనివ్వడానికి నిర్దేశించిన అమూల్ ఫ్యాక్టరీకి. అలాగే చీలపల్లి వద్ద సిఎంసి ఆసుపత్రి అనుబంధ విభాగానికి శంకుస్థాపన చేయన నేపథ్యంలో రానున్న ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పార్టీ కార్యకర్తలు నాయకులు ముఖ్యమంత్రి సభకు అధిక సంఖ్యలో ప్రజలను తరలించి బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ కుమార్ రాజా నియోజకవర్గంలోని పలువురు వైసీపీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు జగనన్న సురక్ష జిల్లా స్థాయి సమావేశం

- హాజరు కానున్న మంత్రులు డాక్టర్ పెద్దిరెడ్డి,నాగేశ్వర్‌రావు

విశాలాంధ్ర - చౌడేపల్లె : చిత్తూరు జిల్లా,పుంగనూరు మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణంలో నేడు అనగా శనివారం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మరియు రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన జగనన్న సురక్ష జిల్లా స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు చౌడేపల్లె మండల వైఎస్సార్ సిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి మంత్రి డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మరియు పౌర సరఫరాల శాఖామంత్రి నాగేశ్వర్ రావు హాజరవుతారన్నారు.ఈ కార్యక్రమానికి చౌడేపల్లె మండలం ప్రజా ప్రతినిధులు,జిల్లా,రాష్ట్ర స్థాయి డైరెక్టర్లు,మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

పద్మ సరస్సు లే అవుట్‌ను పరిశీలిస్తున్న జిల్లా స్పెషల్ అధికారి

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరం పంచాయతీ జగనన్న కాలనీ పద్మ సరస్సు లే అవుట్ ను శుక్రవారం చిత్తూరు జిల్లా స్పెషల్ ఆఫీసర్(ఐఏఎస్)జి.వీర పాండియన్ జగనన్న ఇళ్లలను పరిశీ లించారు.ఈ సందర్భంగా లబ్ధిదారులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జులై 30వ తేదీ లోపు ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. గృహప్రవేశాలు ఉంటుందని వివరిం చారు. కాలనీ లలో వీధిలైట్లు ఏర్పాటు చేయాలని సర్పంచ్ ధనంజయ వర్మాను ఆదేశించారు. మేజర్ పంచా యతీ పద్మశాసులు లబ్ధిదారులు అందరు చక్కగా నిర్మించుకోవడంపై సంతోషం వ్యక్తం చేశారు. సీఎం జగన్మోహన్ రెడ్డి పేదల కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు. ఈయన వెంట జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ టి. పద్మనాభం, డి ఎల్ పి ఓ రవికుమార్, ఎంపీపీ లతబాలాజీ , స్థానిక సర్పం చ్ ధనంజయ వర్మ, మండల కన్వీనర్ శేఖర్ రాజు, కో ఆప్షన్ మెంబెర్ పట్నం ప్రభాకర్ రెడ్డి, తహసీ ల్దార్ రవికుమార్ వర్మ, ఎంపీడీవో మోహన్ మురళి, హౌసింగ్ ఏఈ యోగేంద్ర నాయుడు, పంచాయతీ ఈవో పీ.ఎస్. మణి , సచివాలయ సిబ్బంది, హౌసింగ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

అలరించిన అర్జునుని తపస్సు

- వేడుకగా ఉత్తర గోగ్రహణ

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటినగరంలో వెలసి ఉన్న శ్రీశ్రావనీ సమేత ధర్మరాజులస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవంలో భాగంగా శుక్రవారం అర్జునుని తప్పస్సు భక్తులను ఎంతగానో అలరించింది. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజాకార్యక్రమం నిర్వహించారు. మధ్యాహ్నం 1 గంటకు గాజుల రండిగ గ్రామస్తులు: ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అర్జునుని తపస్సు అందరిని ఆకట్టుకొంది, అర్జునుని చేపదారుడు మెట్టు మెట్టుకు పద్యాలు పాడుతూ తనతో తీసకెళ్లిన నిమ్మకాయలు, విభూతి, పుష్పాలను భక్తులపైకి విసురుతూ తపస్సుమాను అదిరోహించారు. మహిళలు తడిపట్టలతో తపస్సుమాను చుట్టూ అధిక సంఖ్యలో వరపడ్డారు. 'నిమ్మకాయలు వీబూతి కోసం యువత భక్తులు ఎగబడ్డారు, అర్జున తపస్సుని. 'తిలకించేందుకు చుట్టు ప్రక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. అదే విధంగా ఈశ్వరునికోసం అర్జునుడు చేసిన తపస్సు పట్టాన్ని కళ్లకు కట్టినట్లుగా బాగతారిణి రెడ్డెమ్మ గాత్రకచ్చేది నిర్వహించారు. -

పురవీధుల్లోవిహరిస్తున్నాద్రౌపదీధర్మరాజులు:

కార్వేటినగరంలో వెలసి ఉన్న శ్రీద్రౌపదీ ధర్మరాజుల స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి పురవీధుల్లో వైభవంగా ఊరేగారు. ఉద యం అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేపట్టారు. అనం తరం పట్టు వస్త్ర సుగంధ పుష్పాలు, విశేష ఆభరణాలతో సుంద రంగా అలంకరించి భక్తులకు సర్వద ర్శనం కల్పించారు. ఆదే విధంగా వన్యరెడ్లు తీసుకొచ్చిన సారెతో అమ్మవారిని అలంకరించి ప్రత్యేక వాహనంపై ప్రతిష్టించి పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు ఇంటింటా కర్పూర హారతులు పట్టారు. ఉత్తర గోగ్రణంలో భాగంగా నలకులు, సహదేవులు వేషదారులు ఆవుల మళ్లింపు పుట్టాన్ని కనులకు కట్టినట్లు ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్షుడు పోకల సోమనాథ్, కమిటీ సభ్యులు హరిబాబు, శివప్ర కాష్‌బాబురెడ్డి ,క్రిష్ణయ్య యాదవు, ఉభయబారులు,భక్తులుపాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీలు తక్షణమే తగ్గించాలి

విద్యుత్ ఉద్యమంతో వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దింపుతాం - స్మార్ట్ మీటర్లు పెట్టే విధానాన్ని తక్షణమే రద్దు చేయాలి : వామపక్ష పార్టీలు డిమాండ్

విశాలాంధ్ర - తిరుపతి : ప్రజలకు భారంగా మారిన విద్యుత్ చార్జీలను తక్షణమే తగ్గించకపోతే విద్యుత్ ఉద్యమంతో వైసీపీ ప్రభుత్వాన్ని గద్ద దింపుతామని వామపక్ష పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం ఉదయం 10 గంటలకి ఎస్పీడీసీఎల్ కార్యాలయం వద్ద సిపిఐ, సిపిఎం, సుసి(సి), కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎ. రామానాయుడు , జిల్లా కార్యదర్శి పి. మురళి మాట్లాడుతూ విద్యుత్ ట్రూ ఆఫ్ చార్జీలు, సర్ చార్జీలు, కస్టమర్ చార్జీల పేరుతో జగన్ ప్రభుత్వం ప్రజలను దోచుకుంటుందని వాపోయారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో అధికారం రాకముందు చంద్రబాబు ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలతో ప్రజలపై భారం మోపుతున్నారని నేను అధికారంలోకి వచ్చిన వెంటనే 200 యూనిట్లు వరకు ఉచితంగా ఇస్తానని ప్రకటించారని అధికారంలోకి వచ్చిన తర్వాత అతి తక్కువ కాలంలోనే 11 సార్లు పెంచిన చరిత్ర జగన్మోహన్ రెడ్డి దేనిని తెలపారు. మే నెలలో వచ్చిన బిల్లులు మాత్రమే ఒక్కొక్క ఇంటికి 500కు పైగా అదనంగా బిల్లు వేసారని దీనివలన ప్రజలపై భారం మోపడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ప్రజలపై భారం మారిన విద్యుత్ ఛార్జీలను తక్షణమే జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తగ్గించుకోకపోతే బషీరాబాద్ తరహాలో విద్యుత్ ఉద్యమం తప్పదని హెచ్చరించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాగంటి గోపాల్‌రెడ్డి, సుసీ(సి) పార్టీ జిల్లా నాయకులు హరీష్ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విద్యుత్ సంస్కరణలను వైసీపీ ప్రభుత్వం అత్యంత ఉత్సాహంతో వేగవంతంగా అమలు చేస్తుందని విమర్శిం చారు. దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం రైతు మోటార్లకు మీటర్ల బిగించడానికి ఆదానికి దారా దత్తం చేశారని కొన్ని రాష్ట్రాలలో ప్రభుత్వాలు వ్యతిరేకిస్తున్న రైతుల నుంచి అత్యధికంగా వ్యతిరేకత వస్తున్న తరుణంలో బిజెపి కనుకూలంగా ఉన్న రాష్ట్రాలలో ఇప్పుడు ఇళ్లకు కూడా స్మార్ట్ మీటర్లు బిగించాలని ఇది కూడా ఆదాని సమస్త కే వొప్ప చెప్పారని రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం తనపై ఉన్న కేసుల నుండి బయటపడడానికి అత్యుత్సాహంతో స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని వాపోయారు. స్మార్ట్ మీటర్లు వలన భారీ దోపిడీ జరుగుతుందని దీనివలన విద్యుత్ వినియోగదారులపై అధిక భారాలు మోపే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెం చిన విద్యుత్ ఛార్జీల తక్షణమే తగ్గించాలని స్మార్ట్ మీటర్లు ను పెట్టే విధానాన్ని వెంటనే విరమించుకోవాలని లేనియెడల అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని ప్రజలను చైతన్యవంతం చేసి వైసీపీ ప్రభు త్వానికి విద్యుత్ షాక్ తెప్పిస్తామని హెచ్చరించారు. అనంతరం ధర్నా వద్దకి ఎస్పీడీసీఎల్ ఫైనాన్స్ డైరెక్టర్ రావడంతో వారికి వినతి పత్రం ఇచ్చి తక్షణమే ట్రూ ఆఫ్ చార్జీలు, సర్ చార్జీలు, కస్టమర్ చార్జీలను రద్దుచేసి విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని, అలాగే స్మార్ట్ మీటర్లు పెట్టే విధానాన్ని తక్షణమే విరమించుకోవాలని కోరారు. వారు స్పందిస్తూ మీరు చెప్పిన డిమాండ్లను అతి తొందరలో పరిష్కారం చేస్తామని తెలి పారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి జిల్లా విశ్వనాథ్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కే రాధాకృష్ణ, మహిళా సంఘం జిల్లా కార్యదర్శి నదియా,సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కందారపు మురళి, నగర కార్యదర్శి టీ సుబ్రహ్మణ్యం, జైచంద్ర, సాయిలక్ష్మి, సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు ఎన్‌డి.రవి, ఎన్ శివ, కే వై రాజా, పద్మనాభరెడ్డి, ఎన్ మంజుల ,రత్నమ్మ, శ్రీరాములు ,సిహెచ్ శివ, మహేంద్ర , వెంకటేష్ ,సురేష్, ఏపీ బాల, ఆర్వి రమేష్ మునీశ్వర్ , నాగరాజు , రామమూర్తి ,బాబు ,ాజశేఖర్, సుధా, ప్రమీల ,హరిత ,అలివేలమ్మ, బాబు, సూరి, నరసింహులు, సిపిఎం నాయ కులు లక్ష్మీ ,మాధవ్ కృష్ణ, వేణు శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు, తదితరులు పాల్గొన్నారు.

బుచ్చినాయుడు కండ్రిగలో: విద్యుత్ సంస్కరణలు, రుణాల ముసుగులో రైతులు, ప్రజలపై విద్యుత్ భారాలకు కేంద్రం ఇచ్చిన ఆదేశాలు ఉపసంహరించుకోవాలని సిపిఐ, సిపిఎం నాయకులు డిమాండ్‌చేశారు మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టే షన్ ఎదుట శుక్రవారం ధర్నా కార్యక్రమం చేపట్టారు.కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య, సిపిఎం మండల కార్యదర్శి ఎస్ రమణయ్య, సిపిఐ నాయకులు చొక్కా లింగం, చంద్రమ్మ, సిపిఎం నాయకులు బాల గురవయ్య, తిరుపాలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో: పెంచిన విద్యుత్ ఛార్జీలను వెంటనే తగ్గించాలని డిమాండు చేస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీకాళహస్తి విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య, పట్టణ కార్యదర్శి రొడ్డగోపి, మురళి,మస్తాన్,మండల కార్యదర్శులు శివకుమార్, శ్రీనివాసులు, మహిళా సంఘం నాయకులు మునెమ్మ, శుభ రత్నమ్మ, నక్కధనంజయులు, సీపీఎం నాయకులు అంగేరి పుల్లయ్య, గంధం మణి, గురవయ్య, వెంకటేశ్వర్లు, కుమార్, కుప్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

పిచ్చాటూరులో : ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పెంచిన కరెంటు చార్జీలు తగ్గించాలని సిపిఐ కార్యకర్తలు పిచ్చాటూరు సబ్‌స్టేషన్ ముట్టడి ంచడం జరిగింది. కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి అంబాకం చిన్నిరాజు,సిపిఐ నాయకులు చంద్రబాబు అన్నాదొరై మునిచంద్ర ఆనంద్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

గూడూరులో : పెంచిన విద్యుత్ ధరలను నిరసిస్తూ శుక్రవారం గూడూరు పట్టణ పరిధిలోని నెల్ క్యాస్ట్ పరిశ్రమ వద్ద ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట సీపీఐ, సీపీఎం నాయకుల ఆధ్వర్యంలో విద్యుత్ చార్జీల పెంపుకు నిరసనగా శుక్రవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సీహెచ్. ప్రభాకర్ , సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జీ. శశి కుమార్, సీపీఎం సెంట్రల్ శాఖ కార్యదర్శి జోగి శివకుమార్, సీపీఐ పట్టణ కార్యదర్శి షేక్. కాలేషా, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి, మాజీ కౌన్సలర్ ఎంబేటి చంద్రయ్య, సిఐటియు నాయకులు బివి. రమణయ్య, బి. గోపీనాథ్, ఎస్. ముత్యాలయ్య , కె. విపిఎస్ నాయకులు అడపాల ప్రసాద్, సురేష్ , టి. వెంకట రామిరెడ్డి , బి. చంద్రయ్య, టి.రాఘవయ్య, బి.అంకయ్య, జీ. మణి తదితరులు పాల్గొన్నారు.

వెంకటగిరిలో : ఇటీవల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ రంగంలో తీసుకున్న నిర్ణయాలతో ప్రజలపై పెను భారాలు మోపిన విషయం తెలిసిందే. వివిధ రకాల విద్యుత్ చార్జీల పేరుతో మోపిన భారాన్ని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు ప్రయత్నాన్ని ఉపసంహరించుకోవాలని 10 వామపక్ష పార్టీలు రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ కార్యాలయాల వద్ద ధర్నాలు ధర్నాలు జరపమని ఇచ్చిన పిలుపుమేరకు.. శుక్రవారం ఉదయం విద్యుత్ కార్యాలయం ఎదుట సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్‌ల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్ర మంలో రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వివి రమణయ్య, సిపిఎం నాయకులు వడ్డిపల్లి చెంగయ్య మాట్లాడుతూ గతంలో చంద్రబాబు విద్యుత్ చార్జీల భారం మోపితే ప్రజలు గుణ పాఠం చెప్పారని నేడు మోడీ, జగన్ లకు కూడా ప్రజలు షాక్ ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ పట్టణ నాయకులు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్‌లో : పుత్తూరు పట్టణ ప్రాంతంలోని రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున పెంచిన విద్యుత్ చార్జీలను ట్రూ ఆఫ్ చార్జీలను సర్‌చార్జీలను పూర్తిగా తగ్గించాలని సిపిఐ సీపీఎం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలు ట్రూ అప్ చార్జీలు సర్‌చార్జీలు తగ్గించాలని వామపక్ష పార్టీల పిలుపుమేరకు శుక్రవారం ఉదయం పుత్తూరు లో సిపిఐ ,సీపీఎం పట్టణ సమితి ఆధ్వర్యంలో విద్యుత్ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించారు. కార్యక్ర మంలో సిపిఐ పుత్తూరుపట్టణ కార్యదర్శి డి.మహేష్,సీపీఎం నియోజకవర్గ కార్యదర్శి ఆర్.వెంకటేష్ , సిపిఐ నాయ కులు డి. మహేష్ , సిపిఎం నాయకులు ఆర్.వెంకటేష్ తదితరులుపాల్గొన్నారు.

రేణిగుంటలో : విద్యుత్‌శాఖ 'ట్రూ అప్ చార్జీలు, సర్దుబాటు చార్జీలు' పేరుతో పేద, మధ్యతరగతి ప్రజలపైన అధిక బిల్లుల భారం మోపుతోందని సిపిఐ రేణిగుంట మండల సమితి ఆగ్రహం వ్యక్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని వామపక్ష పార్టీలు నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయం వద్ద శుక్రవారం రేణిగుంట కరెంట్ ఆఫీస్ వద్ద సిపిఎం,సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో సిపిఐజిల్లానాయకులు తులసిరాజన్,సిపిఐమండలకార్యదర్శి జే.వి.చలపతి, సుబ్రమణ్యం, భాస్కర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా



జగనన్న సురక్ష కార్యక్రమాలను విజయవంతంచేద్దాం: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట ఆర్అండ్‌బి అతిథి గృహమునందు శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సూళ్లూరుపేట శాసనసభ్యులు,టీటీడీ బోర్డు పాలక మండలి సభ్యులు కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ రేపటి నుంచి జరగబోవు జగనన్న సురక్ష కార్యక్రమాలను నియోజకవ ర్గంలోని అన్ని ప్రాంతాల్లోనూ విజ యవంతం చేయవల సిందిగా నాయకులకు అధికారులను కోరారు. జగనన్న సురక్షతో జనన, మరణ, వివాహ, తదితర పత్రాల కోసం దరఖాస్తులు చేసుకున్న వారి ఇళ్లకే వెళ్లి ధృవపత్రాలను అందజేస్తారు. రాష్ట్రంలో ఇప్పటికే అర్హులైన ప్రతి ఒక్కరికి మేలు జరిగింది. ఇంకా అర్హులైన ఏ ఒక్కరూ లబ్ధిపొందకుండా మిగిలిపోకూడదనే ఉద్దేశ్యంతో కుల,మత,వర్గ, పార్టీలకు అతీ తంగా, లంచాలకు, వివక్షకు తావులేకుండా.. నూటికి నూరుశాతం సంతృప్త స్థాయిలో పారదర్శకంగా సంక్షేమ ఫలాలు అందించాలన్నదే సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి తాపత్రయం అని ఎమ్మెల్యే సంజీవయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో రక్తదాన శిభిరం

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని ఎన్.ఎస్.ఎస్ మరియు ఎన్.సి.సి విభాగం వారు రూయాస్పిటల్ తిరుపతిలోని బ్లడ్ బ్యాంకు వారి సౌజన్యంతో రక్తదాన శిబిరాన్ని శుక్రవారం రోజు ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపాల్ జి.శ్రీనివాసుల రెడ్డి మరియు రూయా వైద్యులు డాక్టర్ జాత్సవి లాంఛనంగా ప్రారంభించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రక్తదానం చేయడం వలన ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేసినవారవుతారని ,ఆవిధంగా వారి కుటుంబాన్ని ఆదుకున్నవారు కాగాలరని అన్నారు. డాక్టర్ జాత్సవి మాట్లాడుతూ రక్తదానం చేయడంలో యువకులు దేశానికి సేవచేయడంలో పరోక్షంగా సాయపడగలరని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈకార్యక్రమానికి విద్యార్థుల నుండి విశేష స్పందన లభించింది.అయితే చాలా మంది విద్యార్థులు పోషకాహార లోపంతో తగినంత బరువు లేకుండా రక్తహీనతతో ఉండటం వల్ల చాలా మంది విద్యార్థులు నిరాశగా వెనుతిరిగ వలసి వచ్చింది. అయితే అర్హులైన 36మంది దగ్గర నుండి వైద్య సిబ్బంది రక్తం సేకరించారు.వైద్యశిబిరం బాగా విజయవంతం కావడానికి సహకరించిన కళాశాల సిబ్బందికి వైద్య బృందం దన్యవాదలు తెలియజేశారు. ఈకార్య క్రమంలో మెడికల్ ఆఫీసర్లు , రాజశేఖర్ రెడ్డి, పరమేశ్వర్లు మరియు వారి సిబ్బంది ఎన్.సి.సి ఆఫీసర్ శ్రీనివాసులు, ఎన్.ఎస్.ఎస్.అధికారులు రఘురాం కళాశాల అధ్యాపకులు నరసింహులు, కోటేశ్వరయ ప్రసన్న కుమార్ రాము సాయి వేంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు పెండింగ్ జీతాలు ఇవ్వాలి

- పిచ్చాటూరు ఎంపీడీవో ఆఫీస్ వద్ద ధర్నా

విశాలాంధ్ర - పిచ్చాటూరు : ఏఐటియుసి సత్యవేడు నియోజకవర్గ కార్యదర్శి అంబాకం చిన్నిరాజు మాట్లాడుతూ పిచ్చాటూరు మండలంలోని పంచాయతీ కార్మికులకు (గ్రీన్ అంబాసిడర్స్ స్వచ్ఛభారత్) 60 మందికి 15 నెలలుగా జీతాలు ఇవ్వకుండా ప్రభుత్వం కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తా ఉందని వెంటనే జీతాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే ప్రభు త్వం ఇచ్చిన జీవో నెంబర్ 680 అమలు చేయాలని స్వచ్ఛ భారత్ కార్మికులు కు పని భద్రత కల్పించి పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని మాస్కు బ్లౌజులు శానిటైజర్స్ మరియు యూనిఫామ్ ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం 26000ఇవ్వాలనిగుర్తింపుకార్డులుఇవ్వాలని ప్రభుత్వాన్నిచిన్నిరాజుడిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్వచ్ఛభారత్ పంచా యతీ కార్మికుల నాయకులు చంద్రబాబు అన్నాదొరై మాట్లాడుతూ కార్మికులు గ్రామీణ ప్రాంతాల్లో చెత్త సదారం మలమూత్రాలను శుభ్రం చేస్తూ గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్యలను కాపాడుతున్న నెల నెల జీతాలు ఇవ్వకుండా వారి కుటుంబాలు పస్తులతో అలమటిస్తున్నాయని రాగమొచ్చిన వైద్యం చేసుకోలేని స్థితిలో ఈ స్వచ్ఛభారత్ గ్రీన్ అంబాసిడర్ కుటుంబాలు ఉన్నాయని వారికి పెండింగ్లో ఉన్న 15 నెలల జీతాన్ని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.

నారాలోకేష్‌ని కలసిన రాజనేని

విశాలాంధ్ర-చిల్లకూరు: వరగలి గ్రామంలో నారాలోకేష్ యువగళం పాదయాత్ర లో నారాలోకేష్‌ని రాజనేని ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు , నిర్వాహకులు రాజనేని శ్రీని వాస్ నాయుడు శుక్రవారం, నారాలోకేష్ సమన్వయ బృందం ఆహ్వానం మేరకు మర్యాద పూర్వకంగా కలిసారు. ట్రస్టు 2016 నుండి ఇప్పటి వరకు నిర్వహించిన సేవాకకార్యక్ర మాలను వివరించారు. లోకేష్ తమ సేవా కార్యక్రమాలు కొనసాగించాలని సూచించారు.

పాఠశాల భూ ఆక్రమణపై తహసీల్దార్ ఆగ్రహం

విశాలాంధ్ర - బాలాయపల్లి : పాఠశాల స్థల ఆక్రమణ చేసిన వారిపై తహసీల్దార్ శ్రీనివాసులు మండిపడ్డారు. శుక్రవారం మండ లంలోని వెంగమాంబపురం గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాల స్థలమును అదే గ్రామానికి చెందిన మల్లికార్జున్ నాయుడు ఆక్రమణ చేశారని గ్రామస్తులు గూడూరు ఆర్డీవో కిరణ్ కుమార్ కి ఫిర్యాదు చేశారు దీంతో సంఘటన స్థలాన్ని తహసీల్దార్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థలమును ఆక్రమిస్తే ఊరుకునేది లేదన్నారు. ఇక ప్రభుత్వ ఆస్తి ని దుర్వి నియోగం చేస్తూ ఉంటే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుం దన్నారు.పాఠశాలకు సంబంధించిన స్థలం ఆక్రమణ చేస్తుంటే మీరు ఎలా ఊరుకుంటా రని గ్రామ సర్పంచిని ప్రశ్నించారు. ఇక దేవాలయం కంటే బడి స్థలాన్ని గౌరవించాలన్నారు అంతేకానీ ఎవరు పడితే వారు ఆక్రమణ చేస్తూ ఉంటే ఊరుకునేది లేదన్నారు . అనంతరం వెంటనే స్థల ఆక్రమణ ను తొలగించారు. విఆర్వో ప్రోత్సాహంతో భూ ఆక్రమణ చేపడుతున్నారు అని గ్రామస్తులు తహసీల్దార్ దృష్టికి తీసుకువచ్చారు. ఆయన వెంట సర్వేయర్ శరత్ రెవెన్యూ అధికారులు, తదితరులు ఉన్నారు.

యువగళంలో ఆనంరామనారాయణ రెడ్డి



విశాలాంధ్ర-చిల్లకూరు: యువగళం కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆనం రామనారాయణరెడ్డి శుక్రవారం పాల్గొన్నారు. నారాలోకేష్‌ని కలసి గూడూరు నియోజకవర్గంలో విజయవంతం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. చిల్లకూరు మండలం తెలుగుదేశం నాయకులను అభినందించారు. తెలుగుదేశం పార్టీ విజయానికి రాజీలేని పోరాటం చేయలని కోరారు. మండల పార్టీ అధ్య క్షుడు వుచ్చూరు వెంకటేశ్వర రెడ్డి సీనియర్ నాయకులు ఎస్ వీఆర్ , కడివేడు భాస్కర్ రెడ్డి, పచ్చా వెంకటేశ్వర్ నాయుడు, కలవకొండ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఆదిశేషారెడ్డి సేవలు అభినందనీయం : పొణకా

విశాలాంధ్ర - గూడూరు : స్టేడియంలో క్రీడాకారుల సందడి నిత్యం ఉండాలనే ఉద్దేశ్యంతో అల్లూరు ఆదిశేషారెడ్డి నిధిని ఏర్పాటుచేసి క్రీడలు జరిగేలా చొరవ తీసుకోవడం అభినందనీ యమని స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ కొనియాడారు. గూడూరు పట్టణంలోని ప్రభుత్వ స్టేడియంలో శుక్రవారం అల్లూరు ఆదిశేషారెడ్డి జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన రోటరీ స్పోర్ట్స్ మీట్‌లో ఆమె పాల్గొని క్రీడా జ్యోతి వెలిగించి పోటీలు ప్రారంభించారు.క్రీడాకారులనుండి గౌరవ వందనం స్వీకరించారు. దేవసేనమ్మ, ఎల్లసిరి గోపాల్ రెడ్డి జెండాలు ఆవిష్కరించారు. వివిధ పాఠ శాలలనుండి పాల్గొన్న క్రీడాకారులను వారు పరిచయం చేసుకున్నారు. అనంతరం స్వచ్ఛఆంధ్ర సంస్థ చైర్ పర్సన్ దేవసేనమ్మ మాట్లాడుతూ చాలా సంతోషంగా ఉందని, మంచి కార్యక్రమం ఏర్పాటుచేశారన్నారు. ఆదిశేషారెడ్డి చనిపోయినా అందరి మదిలో నిలిచిపోయారని తెలిపారు. స్టేడియం క్రీడాకా రులతో కళకళలాడుతుండాలనే ఉద్దేశ్యంతో కొంత నిధిని ఏర్పాటుచేసి క్రీడా పోటీలు నిర్వహిం చేందుకు చొరవ తీసుకున్నారని కొనియాడారు. ఇప్పటికే ప్రతినెలా పేదలకు నిత్యావసర వస్తువులు అందజేస్తున్నారని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో రోటరీక్లబ్ అధ్యక్షుడు కిరణ్ చక్రవర్తి, క్లబ్ ప్రతినిధులు మునిగిరీష్, దశరథరామిరెడ్డి, రవికుమార్, పీవీ క్రిష్ణయ్య తదితరులతో పాటు నాయకులు గోపాల్ యాదవ్, సాయి, సురేష్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

పౌరహక్కులపై అవగాహన కలిగి ఉండాలి : డిప్యూటీ తహసిల్దార్

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: గిరిజనులు పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ తహసిల్దార్ శివయ్య అన్నారు మండలంలోని కుక్కంబాకం పంచాయితీలో శుక్రవారం తానగిల్లు ఎస్‌టి కాలనీ వాసులకు డిప్యూటీ తహశీల్దార్ శివయ్య పౌర హక్కులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ఎస్‌సి, ఎస్‌టిలకు ప్రత్యేకమైన హక్కులు కల్పించిందని తెలియజేశారు. అంటరానితనాన్ని నిర్మూలించి, ఎస్‌సి, ఎస్‌టిలపై అత్యాచా రాలను నిరోధించాలన్నారు. అంటరానితనం, కులవివక్షతో పాటు హక్కులను గూర్చి వివరించారు. సమాజంలో దళితులపై జరిగే దాడులపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు, గ్రామాల్లో కుల, మత బేధాలు లేకుండా సంతోషంగా జీవించాలన్నారు. పౌరులకు ఏమైనా సమస్య లుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం తాగునీరు, విద్య, విద్యుత్, పారిశుధ్యం, పోలీస్, వరకట్న దురాచారం, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. గ్రామంలో ఎస్సీ, ఎస్టీ గ్రామ ప్రజలకు సంబంధించిన విషయాలు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. హక్కులతో పాటు బాధ్యతలను తెలుసుకుని ఉండాలన్నారు. హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు చేపట్టి హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గిల్లిబాబు,సూపర్ డెంట్ త్రివిక్రమరావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ వెంకటసుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శి నందిని, సచివాలయం సిబ్బంది పోలీసులు పాల్గొన్నారు.

ఫ్యాప్టో సదస్సును విజయవంతం చేయండి

రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ జనరల్ చిరంజీవి

విశాలాంధ్ర - గూడూరు : ఫ్యాప్టో ఆధ్వర్యంలో నెల్లూరు టౌన్ హాల్‌లో ఈనెల 2వ తేదీ నిర్వహించనున్న సదస్సును విజయవంతం చేయాలని ఆ ఆర్గనైజేషన్ గూడూరు నాయకులు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. శుక్రవారం గూడూరు ఎన్జీఓ హెూమ్ ఆవరణంలో ఫ్యాప్టో రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ జనరల్ చిరంజీవి మాట్లాడుతూ ప్రభుత్వం జి.ఓ 117ను తీసుకొచ్చి పాఠశాలలను విలీనం చేసి విద్యావ్యవస్థను అస్తవ్యస్తం చేసిందన్నారు. నిర్వీర్యమైన విద్యావ్యవస్థను చక్కదిద్దాల్సిన విద్యాశాఖ కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ ఉపాధ్యా యులను అపహాస్యం చేసే విధంగా వ్యవహరిస్తూన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో ప్రభుత్వ విద్యావ్యవస్థపై ప్రజలకు నమ్మకం పోయేవిధంగా వ్యవహరించడాన్ని ఫ్యాప్టో తీవ్రంగా ఖండిస్తోందన్నారు. అదేవిధంగా సిపిఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి మాటతప్పి జీపీఎస్ అనే కొత్త విధానాన్ని తీసుకొని రావడం అన్యాయమన్నారు. అదేవిధంగా పిఆర్‌సిడిఎ బకాయిలు చెల్లించకుండా ఆర్థిక పరమైన ఇబ్బందులకు గురిచేస్తున్నదని ఫ్యాప్టో నాయకత్వం అభిప్రాయం పడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫ్యాప్టో డిప్యూటీ సెక్రటరీ జనరల్ యస్.చిరంజీవి, గూడూరు తాలుకా ఫ్యాప్టో బాధ్యులు ఎస్.కె.బాబు, వై.సుబ్రహ్మణ్యం రాజు, జి.సుధీర్, సిహెచ్.శివరామిరెడ్డి, ఎ.రవి, ఎం.లక్ష్మీనారాయణ, ఎం.మల్లికార్జున, ఎం.రమణయ్య, ఎం.లక్ష్మీనారాయణ, ఎం.జైపాల్ రెడ్డి, పి.శివరాం ప్రసాద్, భాస్కర్ రాజు, ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతికి కేరాఫ్‌గా వైకాపా ప్రభుత్వం: టిడిపి

విశాలాంధ్ర - గూడూరు : అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా ఉండే వైకాపా పార్టీ నాయకులు లోకేష్ దిష్టిబొమ్మను దహనం చేయడం సిగ్గుచేటని గూడూరు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు దుయ్యబ ట్టారు. గూడూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తిరుపతి జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య మాట్లాడుతూ అక్రమాలకు, అవినీతికి ముందుండే వైకాపా నాయకుల లోకేష్ బాబు గురించి మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉందన్నారు. ఒకప్పుడు గూడూరు మండలంలో కాంద్ర గ్రామంలో బోరు తిప్ప ఉండేది, నేడు అది మీ గ్రావెల్ మాఫియా దెబ్బకి కనుమరుగైందన్నారు, 35 వేల యూనిట్లు తవ్వకాలకు మీకు అనుమతులు ఉంటే, మీరు అధికారం అడ్డం పెట్టుకొని లక్షల యూనిట్లు దోచుకున్నారని ఆరోపించారు. స్థానికంగా ఉండే ఎస్సీ, ఎస్టీలు ప్రశ్నిస్తే వారి మీద అక్రమ కేసులు పెట్టారన్నారు. ఇచ్చిన అనుమతులకు మించి మట్టినితవ్వి కోట్లు సంపాదించుకుంది మీరు కాదా అని ప్రశ్నించారు. రాష్ట్రంలోనే అతిపెద్ద గ్రావెల్ మాఫియా ఈ గూడూరులోనే జరిగిందని విమర్శించారు. సిబిఐ ద్వారా విచారణ చేపిస్తే మీరు చేసిన అక్రమాలన్నీ బయటికి వస్తాయని, మీకు దమ్ముంటే సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. మీరు చేసే అక్రమాలను మా ప్రతిపక్షం నాయకులే కాకుండా మీ సొంత పార్టీ నాయకులు కూడా బహిరంగంగానే విమర్శిస్తున్నారని, మీ ఎమ్మెల్సీ అధికారులకు లెటర్ పెడితేనే కదా గూడూరు కమిషనర్ బదిలీ అయ్యారన్నారు. గూడూరు పట్టణంలో సామాన్య ప్రజలను ఎవరినడిగినా మీ అవినీతి గురించి, మీ కలెక్షన్ల గురించి చెప్తారని విమర్శించారు. గూడూరు పట్టణ అధ్యక్షుడు పులిమి శ్రీనివాసులు మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గంలో ఎక్కడ చూసినా అక్రమాలు, అవినీతి రాజ్యమేలుతుందని దాన్ని నడిపిస్తుండదే మీ వైకాపా నాయకులే కదా, మీరా లోకేష్ బాబు దిష్టిబొమ్మను దహనం చేసేది సిగ్గుండాలి మీకు, పుల్లమ్మ సత్రాన్ని పగలగొట్టి అందులో ఉన్న రంగూన్ టేకు అమ్ముకొని దోచుకుంది మీరే కదా, ప్రజలే మీకు బుద్ధి చెప్పే రోజు తొందరలోనే ఉందన్నారు. లోకేష్ పాదయాత్రకు అడ్డు తగలాలనుకుంటే పాదయాత్రలోనే తొక్కుకుంటూ పోతామని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శీలం కిరణ్ కుమార్ మాట్లాడుతూ లోకేష్ బాబు చేసిన విమర్శలకు ఏం సమాధానం చెప్పాలో గూడూరు శాసనసభ్యులకు తెలియక మతిభ్రమించి లోకేష్ పాదయాత్రలో జనమే లేరని మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. వారికి లైవ్ వీడియోలు చూపిస్తాం రండి అని, ఎంత మంది జనాలు ఉన్నారో మీరే చూద్దురు అని అన్నారు. నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఇబ్రాయిల్, కోటేశ్వరరావు, కొండూరు వెంకటేశ్వరరాజు, రహీం, నటశేఖర్, నరసింహులు, పెంచాలయ్య తదితరులు పాల్గొన్నారు.